ఆదివారం
ప్రజాశక్తి
నవంబర్ 24, 2002



ప్రజాకవి

ప్రవాహజీవి

కాళోజి

హ్యాపీ బర్త్‌డే

(24-11-2002 నుండి 30-11-2002 వరకు)

పి.హృషికేశ్వర్, ఉషశ్విని,తేజశ్విని (కవలలు)
1సం॥, 24.11.2001
విశ్వజ్యోతి- విశ్వేశ్వర్
తిరుమల నగర్- నల్లగొండ

జి. శివకుమార్
9సం॥, 24.11.1993
నర్సమ్మ- యాదయ్య
నందివనపర్తి- రంగారెడ్డి

పి.శోభన్‌బాబు
1సం॥, 24.11.2001
లీలామాధవి-శ్రీనివాసరావు
మంగళగిరి- గుంటూరు

వేజెండ్ల ప్రియనాథ్
1సం॥, 24.11.2001
కల్పన-సాల్మన్‌రాజు
కార్మికనగర్-గుడివాడ

ఎస్.కిరణ్మయి
7సం॥, 24.11.1995
రమ-మాధవరావు
మాధవధార-విశాఖ

ఎస్.సింధు
3సం॥, 24.11.1999
స్వరూప-స్వామి
మంచాల-రంగారెడ్డి

కె.నిఖిల్
7సం॥, 25.11.1995
అరుణ-ఈశ్వర్
దోమల్‌గూడ-హైదరాబాద్

వన్నాల వినీత్
6సం॥, 25.11.1996
శోభారాణి- బుచ్చన్న
గోవిందరాజుల గుట్ట-వరంగల్

లావుడి వాసవి
5సం॥, 25.11.1997
పద్మావతి- విజయభాస్కర్
వనపర్తి- మహబూబ్‌నగర్

ఎ.అనూష
6సం॥, 26.11.1996
శంకరమ్మ-కృష్ణ
తుమ్మలూరు-రంగారెడ్డి

పి.మనోరంజని
నవంబర్-26
లీలావతి-శ్రీనివాసరావు
అనకాపల్లి- విశాఖ

యామిని
1సం॥, 26.11.2001
ధనలక్ష్మి- సాయికుమార్
దోర్నకల్- వరంగల్

చంటి
26-11-2001
వసంతకుమారి-సోమేశ్వరరావు
పుండి- శ్రీకాకుళం

బి.సాయిప్రకాష్
4సం॥, 28.11.1998
రాధిక-రామచందర్
నర్కూడ-రంగారెడ్డి

పి.బాబ్జి
6సం॥, 29.11.1996
తండ్రి : వసంతకుమార్
వన్నెచింతలపూడి- తూ॥గో

జె.శిరీష
6సం॥, 29.11.1996
మురళి-మల్లేశ్వరరావు
పాతపట్నం- శ్రీకాకుళం

జె. సత్యవర్ధిని
3సం॥, 30.11.1999
మార్తమ్మ-శ్యామ్‌రాజ్
పేరలిపాడు-గుంటూరు

బి.సాయికిరణ్
2సం॥, 30.11.2000
రోజా-శ్రీనివాసరావు
ఖమ్మం జిల్లా

కారణాల వలన ఇది జరుగుతోంది. రక్తంలో శాతం అసాధారణంగా పెరిగిపోతుంది. లోని శక్తి ఉత్పాదన విధానం అస్తవ్యస్తమవుతుంది. నే మధుమేహంగా పేర్కొనడం జరుగుతుంది. ధుమేహాన్నే... వాడుకభాషలో షుగర్ వ్యాధి అని... వైద్య పరిభాషలో హైపర్ గ్లైసీమియా అని... డయాబెటిస్ మిలిటస్ అని పేర్కొంటుంటారు. "డయాబెటిస్ అంటే 'అతి మూత్ర విసర్జన' అని... మిలిటస్ అంటే 'తియ్యని' అని" అర్థం.

మధుమేహంలో రకాలు

మధుమేహంలో అనేక రకాలున్నా... ముఖ్యంగా పేర్కొనదగినవి రెండే రకాలు.

మొదటి రకం :

ఇన్సులిన్ డిపెండెంట్ డయాబెటిస్ మిలిటస్ (ఐ.డి.డి.ఎం.). దీనినే టైప్-1 డయాబెటిస్ అంటారు. ఈ రకం 30 సంవత్సరాల లోపు వారిలో వస్తుంది. ప్రస్తుత మధుమేహ బాధితులలో వీరి శాతం చాలా తక్కువ. వీరికి ఇన్సులిన్ ఇవ్వడంతప్ప మరో చికిత్స లేదు. అందుకనే దీనిని 'ఇన్సులిన్ ఆధారిత మధుమేహం'గా పేర్కొంటుంటారు.

రెండో రకం :

నాన్ ఇన్సులిన్ డిపెండెంట్ డయాబెటిస్ మిలిటస్ (ఎన్.ఐ.డి.డి.ఎం). దీనినే టైప్-2 డయాబెటిస్ అంటారు. 40 సంవత్సరాల పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. మధుమేహ బాధితులలో ఈ రకం బాధితుల సంఖ్య అత్యధికం. ఇదే ప్రస్తుతం ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది. ఇన్సులిన్ ఉత్పత్తి, పనితీరులో అసాధారణతలే దీనికి కారణం. అంటే ఇన్సులిన్ ప్రొడక్షన్, యాక్షన్‌లలో లోపం ఉంటుంది.

ఇన్సులిన్ అసాధారణతలకు కారణాలు ఎన్నెన్నో...

శరీరంలో ఇన్సులిన్ అసాధారణతలకు పాంక్రియాస్ (క్లోమ) గ్రంధిలోని లోపాలు, ప్రజల జీవన విధానం, పర్యావరణ సమస్యలు కారణమవుతున్నాయి.

– పాంక్రియాస్ గ్రంధి ఇన్‌ఫ్లమేషన్, నియోప్లాస్టిక్ (కాన్సర్ సంబంధిత) సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి వ్యాధులకు గురి కావడం.

– ఇన్సులిన్ ఫార్మేషన్‌లో లోపాలు అంటే బయాలజికల్లీ తక్కువ యాక్టివ్ ఇన్సులిన్ తయారు కావడం.

– ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే బీటా సెల్స్‌ను వైరస్‌లు... కెమికల్ ఏజెంట్స్ నశింప చేయడం. వైరస్‌లలో రూబెల్లా, మమ్స్ వైరస్‌లు, కెమికల్ ఏజెంట్‌లలో ఎలోక్సాన్, స్ట్రెప్టోజోసిన్, రోడెంటి సైడ్స్ పేర్కొనదగినవి.

– ఇన్సులిన్ రిసెప్టార్స్ తగ్గిపోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటి తగ్గిపోవడం.

– జెనిటిక్ లోపాలలో... ఇన్సులిన్‌ను నియంత్రించే జీన్ మ్యుటేషన్ (ఉత్పరివర్తన)లు రావడం. వంశపారంపర్యత, ఆటో ఇమ్యూనిటి మొదలైనవి.

– ఎదిగే వయస్సులో .. పోషకాహార లోపం వల్ల... బీటా కణాలు నశించడం.

– జీవనశైలిలో మార్పులు (సెడెంటరీ లైఫ్ స్టైల్స్) : వ్యాయామం లేక పోవడం, బరువు పెరిగిపోవడం, స్థూలకాయం, మానసిక ఒత్తిడులకు గురికావడం.

– ఆహారం : తీసుకునే ఆహారం మధుమేహానికి కారణం కాదు. క్వాంటిటీ వల్ల మాత్రమే వచ్చే అవకాశం వుంది.

– ఆల్కహాల్ : మధుమేహం రిస్క్‌ను పెంచుతుంది. పాంక్రియాస్‌పై ప్రభావం చూపుతుంది. స్థూల కాయాన్ని ప్రోత్సహిస్తుంది.

– సామాజిక పరిస్థితులు, నివాస పరిసరాలు, వివాహ పరిస్థితులు, మత, ఆర్థిక పరిస్థితి, అక్షరాస్యత, పట్టణాలు, నగరాలకు వలసపోవడం, ఇవి పరోక్షంగా మధుమేహానికి కారణాలవుతున్నాయి.

– ఇన్సులిన్‌ను క్రియా రహితం చేసే ఇతర హార్మోన్‌ల యాంటగోనిస్ట్‌లు... గ్రోత్ హార్మోన్, థైరాయిడ్ హార్మోన్స్, గ్లూకగాన్, గ్లూకోకార్టి కాయిడ్స్ మొ॥నవి.

మధుమేహం – లక్షణాలు

మధుమేహ వ్యాధిలో అనేక లక్షణాలుంటాయి. వాటిలో వ్యక్తులు స్వయంగా గుర్తించగలిగిన సాధారణ లక్షణాలు తెలుసుకుందాం.

– తరచూ మూత్ర విసర్జనకు వెళ్ళాల్సి రావడం (పాలీ యూరియా)

– తరచూ దాహం వేయడం (పాలీడిప్సియా)

– ఆకలి పెరగడం (పాలీఫేజియా)

– బరువు తగ్గిపోవడం, నీరసం, నిస్సత్తువకు గురికావడం.

మధుమేహం – స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు

మధుమేహాన్ని మూత్రం (యూరిన్) పరీక్ష, రక్త పరీక్షల ద్వారా స్క్రీన్ చేయవచ్చు. నిర్ధారించవచ్చు. భోజనం అనంతరం రెండు గంటల తర్వాత యూరిన్ పరీక్ష చేయడం మంచిది. అనుమానితులకు ఓరల్ గ్లూకోజ్ టోలరెన్స్ టెస్ట్ (ఓ.జి.టి.టి.) నిర్వహించడం ద్వారా మధుమేహాన్ని నిర్ధారిస్తారు. ఫాస్టింగ్ (పరగడుపున) పోస్ట్‌ప్రాండియల్ (భోజనానంతరం రెండు గంటల తర్వాత) బ్లడ్ షుగర్ పరీక్ష చేయడం ద్వారా కూడా మధుమేహాన్ని గుర్తించవచ్చు.

'హైరిస్క్ గ్రూపు' లేదా స్క్రీనింగ్ పరీక్షలు ఎవరికి అవసరం ?

– వయస్సు 40 పైబడిన వారు.

– మధుమేహం కుటుంబ చరిత్ర (ఫ్యామిలి హిస్టరీ) గలవారు.

– గర్భస్థ కాలంలో అసాధారణంగా బరువు పెరిగిపోతున్న వారు. 4.5 కేజీలకు మించిన బరువు గల శిశువుకు జన్మనిచ్చిన వారు.

– చిన్న వయస్సులోనే ఎథిరోస్క్లీరోసిస్‌కు గురైన వారు.

నివారణా చర్యలు – చికిత్స లక్ష్యాలు

మధుమేహం బారిన పడకుండా చాలావరకు జాగ్రత్త వహించవచ్చు. అది ఆయా వ్యక్తుల చేతుల్లోనే వుంది.

– శరీర బరువు అదుపులో పెట్టుకోవడం

– పోషకాహారం, మితాహారం తీసుకోవడం

– క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం.

– ఆల్కహాల్ వంటి దుర్వాసనాలకు దూరంగా ఉండడం.

మధుమేహ బాధితులయితే

– రక్తంలో షుగర్ శాతం సాధ్యమైనంత వరకు సాధారణ స్థాయిలో మెయిన్‌టైన్ చేయడం.

– తక్కువ ఆహారం... ఎక్కువసార్లు తీసుకోవడం.

– వైద్యుని సలహా మేరకు... క్రమం తప్పకుండా యాంటి డయాబెటిక్ డ్రగ్స్ లేదా ఇన్సులిన్ వాడడం.

– ఇంతకుముందే చెప్పినట్టుగా.. రోజూ వ్యాయామం చేయడం.. బరువు పెరగకుండా చూసుకోవడం..

మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే...

మధుమేహాన్ని సకాలంలో గుర్తించి నియంత్రించకపోతే ఎన్నో జీవన్మరణ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం వుంది. శరీరంలోని ప్రతి అవయవం మధుమేహం బారిన పడుతుంది. అందుకనే ఈ వ్యాధిని 'మల్టీ సిస్టమిక్ డిసీజ్'గా పేర్కొంటారు. ఇన్సులిన్ లోపం వల్ల దేహంలోని... కార్బోహైడ్రేట్స్, ఫాట్స్, ప్రొటీన్, వాటర్, ఎలక్ట్రొలైట్ మెటబోలిజంలలో అసాధారణ మార్పులు వస్తాయి. చాలాకాలం... సంవత్సరాల పాటు.. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే.. నేత్రాలు, మూత్రపిండాలు, గుండె, నరాలు దెబ్బతింటాయి. డయాబెటిక్ కాంప్లికేషన్‌లుగా బయటపడతాయి. వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ద్వారా ఈ కాంప్లికేషన్‌లను పూర్తిగా నిరోధించవచ్చును.

సమస్య తీవ్రతను తెలుపుతున్న సంఖ్యలు

మధుమేహం ప్రపంచ వ్యాప్త సమస్య. అయితే వ్యాధి బాధితులలో అధిక శాతం భారతీయులేనని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ విషయాల్లో మనల్ని హెచ్చరిస్తూనే ఉంది. మధుమేహ బాధితుల సంఖ్యను 'ఐస్‌బర్గ్ ఫినామినా'తో పోల్చవచ్చును. ఒక మంచు ముక్క నీటిలో వేస్తే... మూడు వంతులు మునిగి... ఒక వంతు మాత్రమే పైకి కనిపిస్తుంది. మధుమేహ బాధితుల గుర్తింపులో కూడా ఇది వర్తిస్తుంది. నేడు మనం గుర్తించినది కేవలం ఒకవంతు మధుమేహ బాధితులని మాత్రమే. మూడువంతుల బాధితులు... వ్యాధిని గుర్తించకుండా జీవనం సాగిస్తున్నారు. అందుకు కారణాలు అనేకం. వ్యాధి గురించి తెలియకపోవడం... పరీక్షా సదుపాయాలు లేకపోవడం... వంటివి వాటిలో పేర్కొనదగినవి.

ప్రపంచ ఆరోగ్య సంస్థల లెక్కల ప్రకారం 1995లో ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ బాధితుల సంఖ్య 13.5 కోట్లు. 2025 సంవత్సరం నాటికి ఆ సంఖ్య 30 కోట్లకు పెరుగుతుందని ఆ సంస్థ అంచనా వేస్తోంది.

1995లో మన దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య 1.94 కోట్లు. 2025 నాటికి ఆ సంఖ్య 5.72 కోట్లకు పెరుగుతుందని... ప్రపంచ మధుమేహ బాధితులలో... భారతీయులదే అగ్రస్థానమని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. భారతదేశంలో మధుమేహ బాధితులు బయటపడుతున్న పరిస్థితులు అందుకు భిన్నంగా ఏమీ లేవు.

ఏది ఏమైనా... భారతదేశంలో.. మధుమేహం నిరోధ కార్యక్రమాలకు యుద్ధ ప్రాతిపదికన శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది. నిర్లక్ష్యం చేస్తే.. ఈ ప్రజారోగ్య సమస్యకు తగిన మూల్యం చెల్లించక తప్పదు. ★

అంపశయ్య నవీన్

కన్నీళ్ళు కూడా మనమంచికే..

పూర్వం కృష్ణశాస్త్రి "ఎవ్వరని యెంతురో నన్ను? నేనసంత శోకభీకర తిమిరలోకైక పతిని... నాకు కన్నీటి సరుల దొంతరలు కలవు.. నాకమూల్య మపూర్వమానంద మొసగు, నిరుపమ నితాంత దుఃఖంపు నిధులు కలవు..." అంటూ కన్నీళ్ళు తనకున్న గొప్ప ఆస్తి అన్నట్టుగా కవితలు రాశాడు. "మీరు మనసారగా నేడ్వనీరు నన్ను..." అని కూడా కృష్ణశాస్త్రే అన్నాడు. అట్లా రాసినందుకు కృష్ణశాస్త్రిని ఏడుపు కవి అని ఈసడించుకున్న వాళ్ళు కొందరున్నారు "మరపురాని బాధకన్నా మధురమే లేదు. గతం తలచి వగచే కన్నా సౌఖ్యమే లేదు" అంటూ దేవదాసు దుఃఖమే గొప్ప ఆనందం అంటూ పాడాడు. మైస్వీటెస్ట్ సాంగ్స్ ఆర్ దోస్ దట్ టెల్ మై సాడెస్ట్ టేల్స్" (నావిషాద గాథల్ని చెప్పేవే నా తియ్యటి పాటలు) అంటూ షెల్లీ కవితలు రాశారు. దుఃఖాన్నీ, కన్నీళ్ళనూ ఇంత గొప్ప చేసి రాయటమేమిటి? చాలా సార్లు ఏడ్వటం ఆరోగ్య లక్షణం కాదేమో.. ఎవరైనా ఏడుస్తుంటే పక్కనున్న వాళ్ళను వెంటనే ఊరుకోండంటూ ఊరడించటం, ఓదార్చటం మనం చూస్తుంటాం. ఏడ్చే వాళ్ళను చూస్తే మనకు వెంటనే జాలి కలుగుతుంది. పురుషులకంటే స్త్రీలు ఎక్కువగా ఏడుస్తుంటారు. ఏ కొంచెం బాధ కలిగినా స్త్రీల కన్నులు కన్నీళ్ళను స్రవిస్తూనే ఉంటాయి. "నవ్వే ఆడదాన్ని, ఏడ్చే మగవాణ్ణి నమ్మకూడద"న్న ఓ సామెతకూడా పుట్టింది. ఎన్నో సామెతలకు కాలం చెల్లిపోయినట్టుగానే ఈ సామెతకు కూడా కాలం చెల్లిపోయింది. పురుషులు కూడా కొన్నిసార్లు ఏడుస్తారు. ఎందరు ఊరడించినా ఊరుకోకుండా చాలాసేపు ఏడ్చే పురుషుల్ని నేనెంతమందినో చూశాను. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడన్న అభియోగాన్ని ఎదుర్కొంటున్న రోజుల్లో ఎంత గొప్ప బ్యాట్స్‌మ్యాన్నైనా తన భయంకరమైన ఫాస్ట్‌బౌలింగ్‌తో అదరగొట్టిన కపిల్‌దేవ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో ఎలా ఏడ్చాడో మనందరం చూశాం. మొన్న అంటే నవంబర్ 13న రోజు చనిపోయిన మన ప్రజాకవి కాళోజీకి ఏ చిన్న బాధాకరమైన సన్నివేశాన్ని చూసినా ఉద్వేగం కలిగి దుఃఖం వచ్చేది. ఆయన కళ్ళ నుండి కన్నీళ్ళు వర్షించేవి. కృష్ణశాస్త్రి కవిత్వంలో అనేకసార్లు ఏడిస్తే కాళోజీ నిజ జీవితంలో ఎన్నోసార్లు ఏడ్చాడు. ఇటీవలే అంటే ఈ నెల 17న నేనొక అద్భుత దృశ్యాన్ని చూశాను. ఆ రోజు ఇక్కడ జరిగిన ఓ పుస్తకావిష్కరణ సభలో ప్రేమ్‌కుమార్ అనే ఓ యువ రచయిత, గాయకుడూ రాసిన పాటల పుస్తకాన్ని నేనే ఆవిష్కరించాను. ఈ రచయిత తన పుస్తకాన్ని వాళ్ళ అమ్మకు అంకితం చేశాడు. వాళ్ళ అమ్మను కూడా వేదిక మీద కూర్చోబెట్టి, ఆమె కాళ్ళకు మొక్కి ప్రేమ్‌కుమార్ తన పుస్తకాన్ని వాళ్ళ అమ్మకు అంకితమిచ్చాడు. (పుస్తకం పేరు 'అమ్మకు దండం పెడతా...') ఆ తర్వాత ప్రేమ్ తన చిన్నప్పుడు వాళ్ళమ్మ ఎంతో కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తూ కూడా తననెలా బడికి పంపించిందో గుర్తు చేసుకొని 'అన్‌కంట్రోలబుల్'గా ఏడ్వటం మొదలెట్టాడు. ఆయన కన్నులవెంట ధారాపాతంగా కన్నీళ్ళు ప్రవహించాయి. ఆశ్చర్యమేమిటంటే మనకు బాధ కలిగినప్పుడే కాదు, ఆనందం కలిగినప్పుడు కూడా కన్నీళ్ళొచ్చేస్తాయి. ప్రేమ్‌కుమార్‌కు బాధ, ఆనందం రెండూ ఒకేసారి కలిగాయి.

శాస్త్రజ్ఞులు కనుక్కొన్న ఒక కొత్త విషయమేమిటంటే నవ్వటం వల్ల మన గుండెల భారం ఎలా తీరుతుందో ఏడ్వడటం వల్ల కూడా అలాగే తీరుతుంది. నవ్వటం వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో కన్నీళ్ళు కారటం వల్ల కూడా అన్ని ప్రయోజనాలున్నాయి. నవ్వు, కన్నీళ్ళు ఇవి రెండూ మన మెదడులో ఒకేస్థానం లోంచి జనిస్తాయి. నవ్వు ఎలా బ్లడ్ ప్రెషర్‌ని తగ్గిస్తుందో, శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతుందో ఏడుపు కూడా మన బీపీని తగ్గించి రోగ నిరోధక శక్తిని పెంచుతుందని ఇవ్వాళ్ళ పరిశోధకులు తేల్చారు.

కన్నీళ్ళ ద్వారా మనలో ఉత్పన్నమయ్యే మానసిక ఒత్తిడి తగ్గిపోతుంది. ఒక ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పరిశోధకులు తెలుసుకున్నదేమిటంటే స్త్రీలల్లో 85 శాతం మంది, పురుషుల్లో 73 శాతం మంది ఏదన్నా బాధాకరమైన సంఘటనను ఎదుర్కొన్నప్పుడు తనివితీరా ఏడ్చేశాక ఎంతో ఉపశమనాన్ని పొందారట. వాళ్ళ ఆరోగ్యం మెరుగైందట. కన్నీళ్ళ వల్ల మానసిక ఒత్తిడి తగ్గిపోవడమే కాకుండా మరొక ప్రయోజనం కూడా ఉంది. అదేమిటంటే, కన్నీళ్ళు కారుస్తున్న వాళ్ళ మీద చూస్తున్న వాళ్ళకు చాలా సానుభూతి కలుగుతుంది. కన్నీళ్ళు కారుస్తున్న వాళ్ళకేదన్నా సహాయం చెయ్యబుద్ధవుతుంది. మనకేదన్నా అపకారం చెయ్యాలని మనమీదకు వచ్చే వాళ్ళను కూడా కొన్నిసార్లు మన కన్నీళ్ళు మార్చేస్తాయి. మనకు అపకారం చెయ్యకుండా ఆపేస్తాయి. కొన్నిసార్లు మనకు తెలియకుండానే మన కన్నీళ్ళు వాళ్ళను మార్చేస్తాయి. అప్పుడు మనమేమిటో మనకు తెలుస్తుంది. మనకు కొందరు వ్యక్తులతోనో, కొన్ని సంస్థలతోనో, కొన్ని ప్రదేశాలతోనో ఎంత బలమైన అనుబంధం ఏర్పడిందో మనకర్థమవుతుంది.

"విలియమ్ హెచ్ ఫ్రే" అనే ఓ మానసిక వైద్యుడు రాసిన "క్రైయింగ్ : ది మిస్టరీ ఆఫ్ టియర్స్" అనే పుస్తకంలో కన్నీళ్ళను గూర్చి ఎన్నో ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. ఏదన్నా బాధ కలిగినప్పుడు కన్నీళ్ళను కార్చడమే ఆరోగ్యవంతుని లక్షణం అంటాడాయన. వచ్చే కన్నీళ్ళను బలవంతంగా ఆపుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువ కోపం వచ్చినప్పుడు గానీ, దుఃఖం వచ్చినప్పుడు గానీ ఏడిస్తే కోపం నుండి, దుఃఖం నుండి మనకు విముక్తి కలుగుతుంది. దుఃఖాన్ని ఆపుకోవడం వల్ల, కన్నీళ్ళను ఆపుకోవడం వల్ల బ్లడ్‌ప్రెషర్ పెరిగి గుండె జబ్బులొచ్చే అవకాశం కూడా +ఉంది. అయితే "అతి సర్వత్రా వర్జయేత్" అన్నట్టు ప్రతిచిన్న విషయానికిక్కూడా అతిగా ఏడుస్తూ కూర్చోవడం కూడా ఆరోగ్యవంతుని లక్షణం కాదు. మన శరీర నిర్మాణంలోనే.. ముఖ్యంగా మన జన్యువుల్లో అటు నవ్వడానికి, ఇటు ఏడ్వటానికి ఉపకరించే గ్రంథులున్నాయి. అయితే స్త్రీలలో ఇవి ఎక్కువ వుంటాయట. అందుకే స్త్రీలు పురుషుల కంటే నాలుగు రెట్లు ఎక్కువగా కన్నీళ్ళు కారుస్తారట. మొత్తమ్మీద పరిశోధకులు తేల్చిందేమిటంటే నవ్వటం వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో ఏడ్వడం వల్ల కూడా అన్ని ప్రయోజనాలున్నాయని. అయితే నవ్వటానికి క్లబ్బులు ఏర్పడ్డట్టుగా ఏడ్వటానికి ఏర్పడినట్టు లేదు. గుండెల భారాన్ని తగ్గించుకోవడానికి కన్నీళ్ళను మించిన సాధనం మరొకటి లేదంటున్నారు పరిశోధకులు. కాబట్టి నవ్వడం, ఏడ్వటం అన్న ఈ రెండూ ఒకే నాణానికి చెందిన రెండు పార్శ్వాలని మనం మరచిపోవద్దు. ఎప్పుడూ నవ్వుతూనే ఉండాలని, దుఃఖాన్ని మన దరిదాపులకు రాకుండా పారదోలాలని అనుకోవడం పెద్ద పొరపాటు. చాలా మంది సినిమా నిర్మాతలు విషాదాంత సినిమాలను నిర్మించాలంటే భయపడుతుంటారు. ప్రేక్షకులు... ముఖ్యంగా ఈనాటి యువతరం విషాదాంతాలను చూడటానికిష్టపడరన్న ఓ నమ్మకం నిర్మాతల్లో ఏర్పడింది. అది అపనమ్మకమేనని కొంతకాలం క్రితం విడుదలై అఖండ విజయాన్ని సాధించిన 'టైటానిక్' రుజువు చేసింది. ఇదే విషయాన్ని ఇటీవలనే విడుదలైన సంజయ్ లీలా భన్సాలీ నిర్మించిన 'దేవదాసు' సినిమా మరోసారి రుజువు చేసింది. ★



బంగారు ఉంగరం

నసీరుద్దీన్‌కి ఓ స్నేహితుడుండేవాడు. అతను గొప్ప వర్తకుడు. విదేశాల్లో వ్యాపారం చేసేవాడు. ఓసారి సొంత దేశం చూసి పోదామని వచ్చాడు. అప్పుడు నసీరుద్దీన్‌ని కూడా కలుద్దామనుకున్నాడు. ఇంటికి వెళ్లాడు. నసీరుద్దీన్ ఆ వర్తకుడిని సాదరంగా ఆహ్వానించాడు. వ్యాపారం ఎలా సాగుతోందీ అడిగి తెలుసుకున్నాడు. సరిగ్గా అప్పుడు ఆ వ్యాపారి చూపు నసీరుద్దీన్ వేలికున్న బంగారు ఉంగరం మీద పడింది. పేదవాడైన నసీరుద్దీన్ చేతికి అంత అందమైన ఉంగరం వుండడం చూసి అసూయ కలిగింది. దాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలనుకున్నాడు. 'నసీరుద్దీన్! మనం చాలా పాత స్నేహితులం. నాకు విదేశాల్లో వున్నా నీవే గుర్తొస్తున్నావు. అందుకని నీ గుర్తుగా నీ ఉంగరం ఇవ్వు. దాన్ని చూసినప్పుడంతా నీవు నా పక్కనే వున్నట్టనిపిస్తుంది' అన్నాడు ఎంతో ప్రేమగా.

దానికి నసీరుద్దీన్ ఏమాత్రం తడుముకోకుండా 'ఎంత మాట అన్నావు మిత్రమా. నీవంటే నాక్కూడా ఎంతో అభిమానం. ఈ ఉంగరం నా వేలికే వున్నదనుకో. దాన్ని చూసినప్పుడంతా నీవు ఉంగరం అడిగినట్లు, నేను నీకు ఇవ్వనట్లు గుర్తొస్తుంది. అప్పుడు నిన్ను చూసినట్లు, పక్కనే వున్నట్లు అనిపిస్తుంది' అన్నాడు. ఇహ చూస్కోండి ఆ వర్తకుడి నోటి వెంట మాట వస్తే ఒట్టు.

హాయ్...

మీరు క్విజ్ సమాధానాలు చక్కగా రాస్తున్నారు. చాలా సంతోషం . కాకపోతే ఒక చిన్న సూచన. మీరు ఆదివారం నాడు బాలల పేజీ చూడగానే జవాబులు రాసి పోస్టు చేసేయండి. బుధవారం నాటికి మాకు అందుతాయి. అప్పుడు మీ పేర్లను పేజీలో ప్రచురించగలుగుతాం. సరేనా...

నేను కనిపెట్టిన లెక్కల ట్రిక్కు

నాపేరు విజయ్. హుజూర్‌నగర్‌లోని చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా. నాకు లెక్కలంటే చాలా ఆసక్తి. ఈ మధ్య ఓ లెక్కల ట్రిక్కు కనిపెట్టాను. అదేంటంటే 12345679ని 45తో గుణిస్తే వరుసగా 5లే వస్తాయి. అదే విధంగా 12345679ని 54తో గుణిస్తే వరుసగా 6లు వస్తాయి. మీరూ చేసి చూడండి!

గ్రంథాలయం

గ్రంథాలయం... మన గ్రంథాలయం
తెలివి తేటల నిలయం
బంగరు బాటలో పయనం
నవరస భావాల చలనం
గ్రంథాలయంలో పుస్తకాలు
తెలుపునెన్నో విషయాలు
చదివిన వారికిది విందు
పులకించిన మానవాళికి పసందు

ఆర్. నాగవేణి,

8 వ తరగతి, రాహుల్ హైస్కూల్, చీరాల.

కోతు(త)ల వాడు

రుక్మిణి

ఆ రోజు మా ఊర్లోకి 'కోతలాడిపించేవాడు' ఊడి పడ్డాడు. వాడు చూడ్డానికి బహు వింతగా వుండడం వల్ల రావి చెట్టు దగ్గర జనం విరగబడి పోయారు. వాడు పొడవాటి పెద్ద చారల టోపీ తగిలించుకున్నాడా... అట్లాంటిదే గొట్టంపాంటూ.. లొట్టం కోటూ దిగదీసుకుని రెండు మూడు సార్లు ఈలేసే సరికి జనం తట్టుకోలేక చప్పట్లకు తగులుకున్నారు. వాడు చిరిగిన పాతబూట్లూ... కంపుమేజోళ్ళూ... నలిగి మడతలు పడ్డ పాతరకం 'టై' ఓటి తగిలించుకుని మధ్యమధ్యన 'తందానె.. తానే.. తందాన'.. అని సంకర యాసలో వంకర టింకరగా ఒంగిపోతున్నాడు. జనానికి వాడి విన్యాసాలు విశేషంగా ఆకట్టుకుని చాలా వినోదాన్ని అందిస్తున్నాయి!

ఇక కోతి సంగతి చూద్దామంటే వింతగా దానికో పిల్లిగడ్డం వుంది. రంగు రంగుల అతుకుల జాకెటు... చిత్రంగా మొలకు చిన్న చెడ్డీ... తోక బారెడు.. దానికి మూరెడు కుచ్చూ... అయితే దాన్లో కోతి లక్షణాలు కొద్దిగా తక్కువగానే వుండడమే విశేషం! ఆ అంశాన్ని గురించి ఆలోచిస్తున్నంతలోనే ప్రజలు అనుకోకుండా నోర్లు బార్లా తెరిచి హాహాకారాలు చేయాల్సి వచ్చింది. ఎందుకంటే చాలాసార్లు 'కోతాట' చూసిన జనానికి ఇది కాస్త వింతగా మింగుడు పడని చోద్యంలా తోస్తుందాయె!

'కోతులవాడు' కోతలు కోసి కోతితో విన్యాసాలు.. కుప్పిగంతులు. తోక జాడింపులూ చేయించి జనాల్ని నవ్వించి, వినోద పెట్టి పావలో, అర్ధరూపాయో అడుక్కుంటాడు. కానీ మరిక్కడ 'కోతుల వాడు' మాత్రం దానికి భిన్నంగా తానే డాబు కూతలూ.. కారుకూతలూ కోసి వాడే విన్యాసాలూ..పల్టీలు వేస్తూ అందర్నీ నవ్వించే ప్రయత్నం చేస్తున్నాడు. కోతిగారు మాత్రం ఒకసారేమో చప్టామీద కూర్చుని కర్ర ఆడిస్తుంది. పండ్లు బాగా ఇకిలించి వికృతంగా అరిచి ఆర్డర్లు పాస్ చేస్తున్నట్లు కిచకిచ చప్పుళ్ళు చేస్తుంది. ఆ చప్పుళ్ళకు వాడు మరింత బెదిరిపోయి మరో రెండు గెంతులు గెంతి చెమట్లు కక్కుతాడు. మరోసారి మర్కటంగారు చప్టాదిగి అటూ ఇటూ మహారాజుగారి బామ్మర్దిలా పచార్లు చేస్తుంటే అచ్చుకోతిలా 'కోతులవాడు' మోకాళ్ళ మీద నక్కినక్కి కుప్పి గంతులకు తగులుకుంటాడు. భలే వినోదం... అంతా రివర్సు వ్యవహారమాయె!

"రామా శ్రీరామా... అవినీతినసలే సహించని వంశం మనది... ఎట్లాటి వంశం... (అదే మాటని రెండుసార్లు) వంద అవినీతి కేసులు అందుబాటులోకి వచ్చాయి... వచ్చాయి..

చప్టా మీద నుండి మర్కటం గారు కిచకిచమనగానే కోతులవాడు రెండు చేతులతో కండ్లు మూసుకుని అచ్చు కబోదిలా జనం మధ్యలో ఓ రౌండుకొట్టి... కాళ్ళు వేలాడేసి దబ్బున నేల మీద వెల్లకిలా పడడంతో జనమంతా ఘొల్లున నవ్వారు!

"రామా శ్రీరామా... ఈ ఆరు నెలల కాలంలో మన రాష్ట్రం స్థూల ఉత్పత్తి అభివృద్ధి పెరుగుదల రేటు అఖిల భారత రేటు కంటే... రేటు కంటే..

అట్లా అరుచుకుంటూ వాడు ఫెడీల్ ఫెడీల్మని నేల మీద రెండు పిల్లిమొగ్గలు వేసి పల్టీకిలించాడు. జనం అంతా సంబరపడిపోయి చప్పట్లు చరిచాడు. కిందపడిన కోతుల వాడు తేరుకుని మళ్ళా నిటారున నిలబడి మట్టి దులుపుకున్నాడు.

"రామా.. శ్రీరామా.. (కోతులోడు అచ్చు కోతిలా కిచకిచలాడాడు) ఇక్కడ... ఇపుడు ఈ ప్రజలందరూ ఇలాంటి పాతకాలపు వినోదాలతో విసుగెత్తి పోయినారు.. ఇపుడంతా హైటెక్కు వింతల కోసం కళ్ళింతలు చేసుకుని చూస్తున్నారు. కాబట్టి – ప్రజలారా! మీరుగానీ వింత వింత ప్రశ్నలడిగితే మా 'మర్కట రాజా' వారు వింత వింత విన్యాసాలతో మీకు విచిత్రమైన సమాధానాలు చెప్పి సరిపుచ్చుతారు. ఓహో... ఆహో...!" అని వాడు అచ్చు కోతిలా చప్టా మీదికీ... దాన్నుండి కిందికీ గెంతి ఒక ప్రకటన చేసి పిర్రగోక్కుని కోటు ఎగరేసుకున్నాడు.

"అయ్యా రాముల వారూ... మన వ్యవసాయరంగం కసాయి రంగంగా మారిపోయింది. అయిదేండ్ల క్రింద ఇరవై రెండు లక్షలెకరాలకు నీరందించిన ప్రభుత్వ – ఈ అయిదేండ్లలో పదివేల ఎకరాలక్కూడా అదనంగా అందించలేక పోయింది. ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తిరి. అప్పుడు రాష్ట్రం అప్పు ఖాతా పన్నెండు వేల కోట్లు.. ఈ అయిదేండ్లలో అది యాభై వేల కోట్ల రూపాయలకు ఎగబాకింది.. మా రాజా ఇదేం చిత్రమో... ఇదేం దారుణమో..

యాద్గిరి అట్లా తన ప్రశ్నలూ... సందేహాలూ అడుగుతున్నాడా... అవతల కోతుల వాడు ఆ చప్టా మీద అతి భయంకరమైన పల్టీలకు తగులుకున్నాడు. ఒళ్ళూ పైన తెలవకుండా కింది నుండి పైకీ... పై నుండి కిందికీ గెంతుతూ తలకిందులుగా.. కాళ్ళు బార్లాజాపి... నిటారుగా... అట్లా పల్టీలు కొట్టి అలిసి 'మర్కటం వారి' ముందు వినయంగా తలొంచుకు నిలబడినాడు.

"ప్రకృతి... అంతా ప్రకృతే... వానలు కురవ లేదు.. చెరువులు నిండలేదు.. మబ్బులు కమ్మలేదు... మెరుపులు మెరవలేదు... చెరువులు నిండలేదు.. పిడుగులు పడలేదు.. పంటలు పండలేదు...

అట్లా అని వాడు మళ్ళీ విపరీతంగా చీదరబాదరగా పల్టీలకు తగులుకున్నాడు.

"రామా.. బాబూ రామా.. కరంటు కేంటంటి? మొత్తానికి మొత్తం ప్రైవేటు వాడికి రాయితీలిచ్చి కట్టబెట్టినా ఈ ఆర్నెల్లలో నాలుగు శాతం పడిపాయె! పంగలూడిపాయె... మాకేమో కరంటంటే కునుకు పట్టడం లేదాయె"!

"ప్రకృతి.. వానలు కురవలేదు. చెరువులు నిండలేదు... మబ్బులు కమ్మలేదు. మెరుపులు మెరవలేదు... ఉరుములు ఉరమలేదు.. పిడుగులు పడలేదు.. హైడల్ ఉత్పత్తి జరగనే లేదు..

మళ్ళా వాడు కుప్పి గంతులూ... కుంటిసాకులకు తగులుకోవడంతో జనాల్లో 'వినోదం' కాస్తా పోయి 'వికారం' అందుకుంది.

"రోజూ అభివృద్ధో... వృద్ధో అనడమేగాని అదెక్కడ కనబడకపాయె.. పారదర్శకత అంటూనే బియ్యం బొక్కిన కేసుల్ని పాదరసంలా తప్పిస్తిరి.."

"ఫైళ్ళ పరిష్కారం... ఏకైక మార్గం.. అవినీతి అధికారుల హతం! అసలు మన రాష్ట్రంలో ఫైళ్ళన్నీ పరిష్కారమైపోతే ఇక అన్ని సమస్యలూ అయిపోయినట్లే... మరో అయిదారేళ్ళలో ఫైళ్ళను దులిపేస్తాం మారాజా...

అప్పటికే మహారాజులా మర్కటంగారు లేచి నుంచుంది.. కోతులవాడు బహు వినయంగా దానికి దండం పెట్టాడు.

"అసలు కోతి ఆ ప్రపంచ బ్యాంకురా... అది ఆడమన్నట్లు విద్దూరంగా ఈయనగారు కుప్పిగంతులేస్తున్నాడాయె! ఈయన గెంతులూ... ఊకదంపుడూ.. ఎవర్ని ఉద్ధరించలేవని పూరాగా తేలిపోయింది...

ఎగశ్వాస పీల్చుకుని... నిమ్మళించి నింపాదిగా జనాల్ని పావలా... రూపాయి అడుగుదామని కోతులవాడు బయలుదేరే సరికే అక్కడ ఒక్కడుంటే ఒట్టు! ★

...గ్యం, గృహ నిర్బంధం ఆమెకు ...నిస్పృహలను కలిగించాయి. తన పంజరంలో ...విశ్రాంతి లేకుండా పడి వున్నట్టుగా తోచింది. ...ని ప్రేమకు ఆమె హృదయం పులకరించింది. ...యినా తనను సంభాళించుకుని

'... మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు... సానుభూతి అనేది నాకెంతో విలువయింది. కానీ ఇంత గొప్ప వ్యక్తి (కవి) నుంచి సానుభూతి అంటే... ఓహ్... నేనెప్పుడూ వూహించనట్టిది. అందుకు నా కృతజ్ఞతలు స్వీకరిస్తారా? ..' అంటూ జవాబు రాసింది.

ఆ విధంగా ఇద్దరూ ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలెట్టారు. వాటిల్లో కవిత్వం, జీవితం, ఆదర్శాలు, వారికిష్టమైన పనుల గురించి వుండేది. ఆ ఉత్తరాల నిండా ఒకరి పట్ల ఒకరికి గల మెప్పు, ఆసక్తి కనిపించేవి.

ప్రతి ఉత్తరంలోనూ బ్రౌనింగ్ 'ఆమెను చూడటానికి అనుమతి ఇవ్వవలసిందిగా' వేడుకునే వాడు. ఆమెకూ అతన్ని కలుసుకోవటం ఇష్టమే కానీ తదనంతర పరిణామాలు వూహించి ఆమె ప్రతీసారి ఏదో ఒకసాకుతో అతని అభ్యర్థనను త్రోసి పుచ్చేది.

తనకు రక్షణ లేని విషయాన్ని, తన డబ్బును గురించి, ముఖ్యంగా తాను అతనికన్నా 6 సంవత్సరాలు పెద్ద (అప్పటికి ఆమె వయసు 39 సంవత్సరాలు) అన్న విషయాన్ని అతనికి విపులంగా రాసింది.

".. నన్ను చూడటం గానీ, నా మాటలు వినటం గానీ అంత ముఖ్యంగాదు. మీరు లండన్‌లో మాట్లాడిన దానితో పోలిస్తే, నాకసలు మాట్లాడటమే రాదని చెప్పాలి... అయినా రండి... మీ కోసం ఇక్కడ కొన్ని నిజాలు, ఒక స్నేహితురాలు ఎదురు చూస్తూ వుంటుంది." అంటూ ఆఖరికి తన బ్రౌనింగ్‌కు పంపింది ఎలిజబెత్...

☆ ☆ ☆

20.05.1845న సరిగ్గా మధ్యాహ్నం 3 గంటలకు బ్రౌనింగ్, నెం.5, ఎంపోల్ స్ట్రీట్ డోర్‌బెల్ మ్రోగించాడు. ఎలిజబెత్ సోదరి అయిన 'హెన్‌రీటా' బ్రౌనింగ్‌ను ఆహ్వానించి ఎలిజబెత్ గదిలోకి తీసుకెళ్ళింది. తాను ఎంతో ఇష్టపడుతున్న ఎలిజబెత్ నయన సౌందర్యానికి ముగ్ధుడయ్యాడు బ్రౌనింగ్. అక్కడ ఒక గంటన్నర సేపు గడిపివెళ్ళిపోయాడు బ్రౌనింగ్.

ఆ పిదప మరికొన్ని సార్లు ఆమెను సందర్శించాడు బ్రౌనింగ్. ప్రతీసారీ తన ప్రేమను ఆమెకు వెల్లడించేవాడు. ఆమెకు ఇప్పుడు అతడే సర్వస్వంగా మారాడు. డోర్‌బెల్ మోగటం కోసం, అతని అడుగుల సవ్వడి కోసం ఆమె నిత్యం ఎదురు చూసేది.

గొప్పగొప్ప డాక్టర్ల వల్ల కానిది బ్రౌనింగ్ మాటలతో, అతని ప్రోత్సాహంతో సాధ్యమయింది. ఆమె నెమ్మదిగాలేచి కూర్చోవటానికి, అక్కడినించి కిటికీ దాకా నడవటానికి, ఆ కిటికీలోంచి కనిపించే తోట, దూరాన మంచులతో అస్పష్టంగాకనిపించే 'చిమ్నీ'ల అందం ఆస్వాదించడానికి అతడు తోడ్పడేవాడు.

క్రమంగా తనంతట తానే కిటికీ దాకా నడవడం, మెట్లు దిగి డ్రాయింగ్‌రూం లోకి వెళ్ళి కూర్చోవటం వచ్చింది ఆమెకు. ఆమె ఇంకా ఇంకా పనులు చేయాలని అతడు ప్రోత్సహించే వాడు. ఆమె అతన్ని పూర్తిగా నమ్మింది.

అప్పుడప్పుడు గుర్రం బగ్గీలో బయటికి వెళ్ళి రావటానికి, దగ్గరలోనే వున్న పార్కు దాకా నడవటానికి తగిన శక్తి వచ్చింది ఆమెకు ఇప్పుడు.

పార్కులో తన కాళ్ళ క్రింది మెత్తని గడ్డి స్పర్శను, ముఖం మీద పడిన వర్షపు చినుకుల వల్ల కలిగిన అనుభూతిని ఆమె తన హృదయంలో జాగ్రత్తగా దాచుకుంది. ఇంతకాలంగా తాను కోల్పోయిన వాటన్నిటినీ, ఒక్కొక్కటే అనుభవం లోకి తెచ్చుకోసాగింది.

తన అక్క 'బా'లో వస్తున్న ఆశ్చర్యకరమైన మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్న ఆమె సోదరి వారిద్దరి మధ్య గల అనురాగాన్ని అర్థం చేసుకోగలిగింది. మొదట వాళ్ళ తండ్రి కూడా వాళ్ళిద్దరి మధ్య స్నేహం కన్నా వేరే ఏమీ ఉంటుందని అనుకోలేదు. కానీ త్వరలోనే బ్రౌనింగ్ ప్రభావం ఎలిజబెత్ మీద ఎంత వుందో గమనించి చింతాక్రాంతుడయ్యాడు. కానీ వాళ్ళిద్దరూ ప్రేమించుకుంటున్నారనుకోలేదు. తమ ప్రేమ చాలా రహస్యంగా వుండాలనే (వుంచాలనే) విషయం ఎలిజబెత్‌కు తెలుసు. తన సోదరి హెక్‌రీటా ఒక ఆర్మీ కెప్టెన్‌ను ప్రేమించిన విషయం తెలిసినప్పుడు తండ్రి ఆమెతో తమ తల్లిగారి బైబిల్ మీద 'అతణ్ణి జన్మలో తిరిగి చూడన'ని ప్రమాణం చేయించిన సంగతి ఆమె మరచిపోలేదు.

అలాగే తమ సోదరుడు జమైకాలో ఒక యువతిని పెళ్ళాడగోరినప్పుడు, 'కుటుంబ విషయాలు చూసుకోవాలి' అని అతణ్ణి అత్యవసరంగా పిలిపించి, అతని వివాహం కాకుండా ఎట్లా చేసిందీ ఆమెకు గుర్తుంది.

తండ్రి కట్టుబొట్ల మూలంగా ఎలిజబెత్ ఎంత కష్టపడుతుందో బ్రౌనింగ్‌కు బాగా అర్థమయింది. 'ఆ కట్టుబాట్లను, బంధాలను తెంచుకుని వచ్చేసి తనను వివాహం చేసుకొమ్మ'ని ఆమెను ఎంతో ప్రాధేయపడ్డాడు. హృదయ పూర్వకంగా అతణ్ణి ప్రేమిస్తున్నా, అట్లా చేయటానికి సరిపడేంత గుండె ధైర్యం ఆమెకు కరువయింది. రోజురోజుకు తండ్రికి బ్రౌనింగ్ మీద చిరాకు పెరుగుతుండడంతో తన జీవన్మరణ సమస్యకు, బందిఖానాకు – స్వేచ్ఛా ప్రపంచానికి మధ్యవున్న అడ్డు తొలగించుకోవటానికి సమయమాసన్నమవుతోందని ఆమెకు అర్థమయింది. ఆఖరికి బ్రౌనింగ్‌ను 'సెయింట్ మెరైల్‌బోన్ చర్చి' దగ్గర కలుసుకుని వివాహమాడటానికి తన సంసిద్ధతను తెలిపింది ఎలిజబెత్.

అప్పుడప్పుడు తన పరిచారికతో కలిసి బయటికి వెళ్తున్నట్లుగానే ఆ రోజు కూడా అంటే 12.09.1846 (శనివారం) నాడు కూడా బయటికి వెళ్ళింది ఎలిజబెత్. చర్చివద్ద ఆమె కోసం ఎదురు చూస్తున్నాడు బ్రౌనింగ్. ఆమెకు చాలా కంగారుగా ఉంది. కాని బ్రౌనింగ్ మాత్రం చాలా ధైర్యంగా, దృఢ విశ్వాసంతో ఉన్నాడు. ఆ విధంగా కొద్దిమంది సాక్షుల సమక్షంలో 'వివాహ లైసెన్స్' మీద రాబర్ట్ బ్రౌనింగ్, ఎలిజబెత్ బారెట్ సంతకాలు చేశారు. కొద్దిసేపు అక్కడ గడిపి, ఎంతో ఉద్వేగంతో ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది ఆమె.

'అంటే! ఇప్పుడు తాను మిసెస్ బ్రౌనింగ్ అన్నమాట!' ఆ నిజం ఆమెతో ఉన్న పరిచారిక కొక్కదానికే తెలుసు.

సరిగా ఒక వారం తర్వాత ఆమె తన భర్త బ్రౌనింగ్‌ను కలుసుకునేలా, ఆ తర్వాత వాళ్ళిద్దరూ ఇంగ్లాండ్‌ను వదిలి వెళ్ళిపోయేలా నిర్ణయించుకున్నారు. అది చాలా అద్భుతమైన నిర్ణయం!

ఇన్నాళ్ళూ తనకు చెరసాలగా భాసించిన ఆ ఇంటిని వదిలిపెట్టి 19.09.1846న ఎలిజబెత్ తన పెంపుడు కుక్కతోనూ, నమ్మకస్తురాలయిన తన పరిచారికతోనూ బయటపడింది.

వెళ్ళే ముందు ఇంట్లో అందరికీ పేరు పేరునా లేఖలు రాసి పెట్టింది. ఇప్పటిదాకా తన తండ్రి చెప్పిన ప్రతిమాటనూ విన్న ఆమెకు ఆయనకు ఉత్తరం రాయటం చాలా దుర్భరమనిపించింది. "... ఒకప్పుడు మీరు ఎంతో ప్రేమించిన మీ కూతుర్ని క్షమించండి" అనిరాసింది ('ఒకప్పుడు' అనటం గమనార్హం). ఆ మాట ఆమె పట్ల నిజమే అయింది. ఎందుకంటే ఆ తర్వాత ఆమె తన తండ్రిని ఎప్పుడూ చూడలేదు. మాట్లాడలేదు.

ఆ తర్వాత ఆమె 'తనను క్షమించమం'టూ రాసిన ఎన్నో ఉత్తరాలను ఆయన కనీసం తెరవకుండా, చదవకుండానే, కొన్ని సంవత్సరాల తర్వాత ఆమెకు తిప్పి పంపించాడు.

ఇంగ్లాండ్ నుంచి బ్రౌనింగ్, ఎలిజబెత్‌లు పారిస్‌కు, పిసాకు, ఫ్లారెన్స్‌కు వెళ్ళారు. ఒకరి సమక్షంలో ఒకరు ద్విగుణీకృత ఉత్సాహంతో, సంతోషంతో గడపసాగారు. అతనికి ఆమె ప్రేమ స్వరూపిణి. ఆమెకు అతను తన జీవితంలో సంతోషాన్ని నింపిన సర్వస్వం. ఇప్పుడు ఆమెకు పూర్తి ఆరోగ్యం చేకూరి అందరిలానే జీవించేశక్తి సమకూరింది. పిసాలో కొంతకాలం గడిపాక, ఫ్లారెన్స్‌కు వెళ్ళి అక్కడ 'కాసాగిడి' అనే ప్యాలెస్‌లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు.

1851లో ఎలిజబెత్ రాసిన "కాసాగిడి విండోస్" అనే గేయంలో ఈ భవనం గురించిన ప్రస్తావన ఉంది. క్రమక్రమంగా ఆ గృహం పండిత ప్రకాండులను, కళాకారులకు, రాజనీతిజ్ఞులకు నిలయమైంది–ఆమెకు వాటన్నింటిలోనూ ఆసక్తి వుండడం వల్ల, అప్పటి ఇటలీ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆమె సమర్థించింది. ఆ కాలంలో ఆమెరాసిన కవిత్వం – కవిత్వ విశిష్టతనే గాక అన్యాయం, బానిసత్వం, బాల కార్మికుల శక్తిని కొల్లగొట్టడం పట్ల ఆమె నిరసనను కూడా ప్రతిబింబించింది.

అప్పట్లోనే ఆమె 'ఆరోరా లే' అని నవల రాసింది. అందులో కథా నాయిక తాను కవిత్వం రాయటం కోసం వివాహాన్ని కూడా ఎట్లా తిరస్కరించిందో వర్ణించింది.

☆ ☆ ☆

తన 43వ పుట్టిన రోజు జరుపుకున్న కొద్ది రోజులకే (1849లో) ఒక బాబుకు జన్మనిచ్చింది ఆమె.

అందుకు ప్రతిఫలంగా బ్రౌనింగ్‌కు ఏదన్నా కానుక సమర్పించాలనుకుంది ఆమె. తన ప్రేమనంతా రంగరించి 44 గీతాలు రాసి, వాటిని రహస్య నిధిగా దాచుకుంది. అందులో మొదటి గీతం తాను బ్రౌనింగ్‌ను ప్రేమిస్తున్నానని తెలుసుకున్నప్పుడు రాసింది. చివరి గీతం తమ వివాహానికి రెండు రోజుల ముందు రాసింది. ఆ గీతాలలో ఆమె తన హృదయాన్ని, ఆత్మను పూర్తిగా ఆవిష్కరించింది. తన ప్రేమను, జైలులాంటి గదిలో తాను అనుభవించిన బాధను, సంతోషాన్ని కూడా పూర్తిగా నింపింది.

ఆ గీతాలను తన కానుకగా అతనికే సమర్పించటానికి వాటినన్నిటిని కట్టగట్టి అతని షర్ట్ జేబులో పెట్టింది. ఆ తర్వాతెప్పుడో బ్రౌనింగ్ "ఇన్నాళ్ళ నించీ నాకు చూపించ కుండా ఈ గీతాలను ఎందుకు దాచిపెట్టావు?" అని అడిగితే "కవులు తమ స్వంత ప్రణయాన్ని గురించి రాయకూడదు అంటారు కదా అందుకే చూపించలేదు" అని చెప్పింది.

ఆ ప్రేమ గీతాలను పూర్తిగా చదివిన బ్రౌనింగ్ "షేక్స్‌పియర్ తర్వాత ఇంత చక్కని ప్రేమగీతాలు ఎవరూ రాయలేదు" అన్నాడు వాటిని పబ్లిష్ చేస్తే బాగుంటుందని కూడా అనుకున్నాడు. కానీ "అవి పూర్తిగా వ్యక్తిగతమయినవికాబట్టి, బయటి ప్రపంచానికి తెలియవలసిన అవసరం లేదు" అని ఎలిజబెత్ అభిప్రాయం.

"అవి వ్యక్తిగతమయినవే అయినప్పటికీ

(మిగతా 23వ పేజీలో)

సాహిత్య విమర్శ

సాహిత్య విమర్శను దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే సమాజమూ, రచయితా, రచనా, పాఠకుడూ సాహిత్యానికి సంబంధించిన నాలుగు అంశాలు. అందుచేత ఈ నాలుగు తప్పిదాల నుంచే విమర్శ సాధ్యమని ఆధునిక సాహిత్య శాస్త్రం చెబుతోంది. వాటిని ఆధారంగా చేసుకునే సాహిత్య విమర్శా సూత్రాలూ, అనువర్తిత విమర్శా ఈ శతాబ్దంలో విరివిగా వచ్చింది. పాశ్చాత్య విమర్శకులు సాహిత్య విమర్శను సమాజ కేంద్రిత విమర్శ, రచయిత కేంద్రిత విమర్శ, రచనా కేంద్రిత విమర్శ, పాఠక కేంద్రిత విమర్శ అను నాలుగు ప్రధాన మార్గాలుగా విభజిస్తారంటూ - ఈ నాలుగు దృక్పథాలూ చారిత్రికంగా అభివృద్ధి చెందిన విధానాన్ని, వాటిలో ఉన్న ఉప స్రవంతుల గురించి రచయిత వివరంగా తెలియజేశారు. ఆ తరువాత భారతదేశంలో సాహిత్య సిద్ధాంతమూ, అలంకార శాస్త్రమూ అభివృద్ధి చెందిన క్రమాన్ని తెలియజేశారు. భారతీయ సాహిత్య సంప్రదాయంలోని ప్రధాన స్రవంతులైన రస, ధ్వని సిద్ధాంతాల గురించి కూడా వివరించారు. చివరగా పాశ్చాత్య దేశాలలో సాహిత్య సిద్ధాంతమూ, సాహిత్య విమర్శా అభివృద్ధి చెందిన విధానాన్ని తెలియజేశారు. అందులో భాగంగానే ఇరవయ్యవ శతాబ్దంలో వచ్చిన నవ్య విమర్శను గురించి, నిర్మాణ వాద విమర్శను గురించి, వివిధ నిర్మాణోత్తర విమర్శా పద్ధతుల గురించి కూడా పరిచయం చేయడం విశేషం. గత పాతిక శతాబ్దాలుగా అటు పాశ్చాత్యదేశాల్లోనూ, ఇటు భారతదేశంలోనూ ఇంతమంది సంవేదనాశీలురైన విద్వాంసులు కృషి చేసినా సమగ్రమైన సాహిత్య సిద్ధాంతంకానీ, సాహిత్య విమర్శా విధానం కానీ రూపొందలేదు. ఇంతవరకు మనం తెలుసుకున్న విధానాలలో ఏదీ కూడా స్వతంత్రమైనదీ కాదు. సమగ్రమైనదీ కాదనే నిర్ధారణలు మనల్ని ఆలోచింప చేస్తాయి.



విమర్శా శిల్పం
రచన : వల్లంపాటి వెంకటసుబ్బయ్య
పేజీలు : 131, **వెల:**రూ. 30/-
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

- కె.పి.అశోక్‌కుమార్

స్వీకారం

కథాంజలి
రచన : ఎస్సారె, **వెల :** 80;
ప్రతులకు :
ఎస్సారే, ఫోన్ నెం.: 7796065
విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు,
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు,
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్

చేయూత
ప్రచురణ : మహిళా ఐక్యవేదిక, అనంతపురం; **వెల :** 20;
ప్రతులకు :
మేరీ, కన్వీనర్ మహిళా ఐక్యవేదిక, అనంతపురం

ప్రజలు - ప్రగతి
(ఐదు ఆసియా దేశాల అనుభవాలు)
రచన : మండలి బుద్ధప్రసాద్; **వెల :** 40;
ప్రతులకు :
దివి ఐతిహాసిక పరిశోధక మండలి, గాంధీ క్షేత్రం, అవనిగడ్డ, కృష్ణాజిల్లా, - 521121.

మతం చేసే గాయాలపై ఎక్స్‌రే రిపోర్ట్

ఆ మధ్య కాలంలో 'అరసం, విరసంలు ఇంకా ఉన్నాయా?' అని అమాయకంగా ఓ ప్రశ్న వేశారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'జనకవనం' సభలో ప్రొ॥ ఎస్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ (సాయంత్ర సభలో) ఉదయం నుండి ఇప్పటిదాకా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన కవులు వినిపించిన ప్రైవేటీకరణ, ప్రజారహిత సంస్కరణల వ్యతిరేక కవితలే దానికి సమాధానం' అన్నారు. ఇది ఎంతవరకు సమాధానమన్న విషయం పక్కన బెడితే, అప్పటి నుండి ఇప్పటివరకూ కమ్యూనిస్టుల మీద వారి అనుబంధ సంస్థల మీద పనిగట్టుకొని బురద చల్లడం పరిపాటయ్యింది. (వాటిని జనం నమ్మట్లేదన్నది వేరే విషయం)

"రవి కాంచని చోట కవి కాంచున్" సమాజాన్ని ఎక్స్‌రే తీయగల శక్తి కలానికే ఉందనడానికి మరో నిదర్శనం 'అరసం' ప్రచురించిన 'విశ్వాస విధ్వంసం.' దీనిలో నలుగురి ప్రసంగాలు (రాజమండ్రి మహాసభల్లోనివి) ఉన్నాయి. ప్రతి కవి హృదయం, ఆ మాటకొస్తే మానవత్వమున్న ప్రతి మనిషీ ఖండించిన సంఘటన గుజరాత్‌లో జరిగిన, జరుగుతున్న హింసాకాండ.

"ఏ సమస్యకైనా పూర్తి పరిష్కారం ఆ సమస్య మూలాల్లోకెళ్తేనే ఉంటుంది. ఉపరితలాన్ని చూస్తే నిర్దోషి దోషిగా చిత్రించబడ్తాడు. అందుకే నిజమైన దోషిని ప్రజల (పాఠకుల) కోర్టులో నిలబెట్టే ప్రయత్నం ఈ పుస్తకం చేసిందనడంలో సందేహం లేదు.

"ప్రకృతి ప్రతి మతానికీ ప్రధానమైనప్పుడు, మానవ శ్రమ అప్రధానమైనప్పుడు దేవుడు కన్పిస్తాడు" చాలా ఔన్నత్యంగా మార్క్సిస్ట్ దృక్పథంతో ఆర్.ఎస్.రావు తన 'సామ్రాజ్యవాదం-ముస్లిం సమాజంపై దాడులు' అనే అంశంలో వివరించారు. 'మతమనేది లాభాల వేటకు సామ్రాజ్యవాదంతో కలుస్తుంది.' లౌకికవాదంలోని లౌక్యాన్ని విడమర్చి చెప్పారు. ఈ ప్రసంగ పాఠంలో గుజరాత్‌లో ఇప్పటివరకూ జరిగిందదే. తమ స్వార్థ ప్రయోజనాల కోసం అమాయకుల్ని బలి తీసుకోవడం వెనుక ఉన్న బహిరంగ రహస్యమూ ఇదే.

మీడియా కూడా ప్రజల ఆచారాల్ని రాయడంలో 'విభజించు పాలించు' అనే సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటించే విధానాన్ని, సంఘటనల్ని ఉదహరిస్తూ వరవరరావు 'సెక్యులరిజం హిందూత్వ రాజకీయాలు' అనే అంశంలో తడిమారు. ఇదే ప్రసంగంలో స్వామీ వివేకానందుణ్ణి ఆక్షేపించడం ఆశ్చర్యంగానే కనిపిస్తుంది.

ఇక్కడి స్థానిక మార్కెట్లలో ముస్లిం చేతులతో తయారైన వస్తు మార్కెట్‌ని కూల్చడానికి, చివరికి వాళ్ళను భౌతికంగా నిర్మూలించడానికి హిందూ మతోన్మాదంతో సామ్రాజ్యవాదం మిలాఖతయిందని గుజరాత్ గాయం గురించి ఒకే మాటలో చెప్పడమూ కన్పిస్తుంది ఈ ప్రసంగాల్లో.

గోద్రా సంఘటనల పూర్వాపరాలు, ఆ ప్రాంతంలో తాము చూసిన, విన్న రిపోర్టులు, సూక్ష్మంగా ఇవ్వగల్గడంతో పాఠకులకు 'గోద్రా'లో అసలేం జరిగిందో తెలుసుకొనే క్రమంలో ఏర్పడ్డ కన్ఫ్యూజన్‌ని తొలగించగల్గుతుందీ పుస్తకం.

సామ్రాజ్యవాదులు, హిందూ మతోన్మాదులతో కలిసి చరిత్రను తమ కనుగుణంగా మల్చుకొంటున్న విధానాన్ని సెక్యులరిజం రంగెలుస్తున్న విషయాన్ని ఇంకా అనేక విషయాలపై తమ అభిప్రాయాల్ని 'అరసం' వైఖరినీ తెలియచెప్పిన తీరు పాఠకులకు నిజాల్ని తెలుసుకుంటున్నాం, జరుగుతున్న మోసాల్ని వింటున్నామన్న సంతృప్తినిస్తుందీ 'విశ్వాస విధ్వంసం.' ఆ క్రమంలో 'అరసం' అభినందనీయమే.



విశ్వాస విధ్వంసం
(రాజమండ్రి మహాసభల ప్రసంగ పాఠాలు)
వెల : రూ. 20/-,
ప్రతులకు : దిశ పుస్తకకేంద్రం, హైదరాబాద్, నవోదయబుక్ హౌస్, హైదరాబాద్, ప్రజాశక్తి బుక్‌హౌస్, హైదరాబాద్

- వేము

తెలుగు చిత్రసీమ రారాజు ఎన్టీఆర్ ఆఖరి చిత్రం మేజర్ చంద్రకాంత్‌లో "పుణ్యభూమి నాదేశం నమోనమామి ధన్యభూమి నాదేశం సదాస్మరామి" అనే పాట శ్రోతలకు గుర్తుండేవుంటుంది. దేశంకోసం పోరాటం సలిపిన అమర వీరుల త్యాగాలను అక్షరరూపం చేసిన నాటక, సినీ గేయరచయిత జాలాది మనకున్న సీనియర్ గీత రచయితల్లో ఒకరు. రాశికన్నా వాసి ముఖ్యమనుకునే జాలాది వెయ్యికి పైగా సినిమా పాటలకు ప్రాణం పోశారు. చిత్రకారునిగా, నాటక ప్రయోక్తగా, గేయరచయితగా అపార అనుభవం కలిగిన జాలాదితో ఈ వారం ఇంటర్వ్యూ.



బహుముఖ ప్రజ్ఞాశాలి జాలాది

మీలో సినిమాపాటలు రాయాలనే తపన ఎలా ప్రారంభమైంది?

సిద్ధాంత రహిత శూన్యమైన వ్యవస్థలో మగ్గుతున్న సమాజాన్ని చిన్నతనంనుంచే సమ సమాజంవైపు నడిపించటానికి అక్షరాన్ని ఆయుధంగా మలచాలనేది నా తపన. స్వతహాగా మా తండ్రిగారు స్వాతంత్ర్య సమరయోధులు. 8వ తరగతి నుంచి నాకు చిత్రలేఖనం, రాయటంపై మక్కువ ఎక్కువ. అప్పట్లో ఫోర్త్‌ఫామ్‌నుంచి స్పెషల్ తెలుగు ఉండేది. దిగ్గజాల్లాంటి తెలుగు బోధకులుండేవారు. రాయ మల్లికార్జునశర్మ, బసవ కోటిలింగం, సత్యనారాయణ చౌదరి తెలుగు చెప్పేవారు. వారి ఆశీస్సులే నా కలానికి ప్రేరణనిచ్చాయి.

గేయరచనలో మీ కుటుంబ సభ్యులు ఎలాంటి తోడ్పాటు అందించారు?

నేను 1930లో జన్మించాను. నా తండ్రిగారు జాలాది ఇమ్మానియేలు జనని అమృతమ్మ గృహిణి. నాన్నగారు ఆరోజుల్లో ఆంధ్రా యూనివర్శిటీ సెనేటర్. జిల్లా బోర్డు మెంబర్‌గా పనిచేశారు. నాకు ఐదుగురు సంతానం. ఒక మగ, నలుగు ఆడపిల్లలు. అందరికీ వివాహాలైనాయి. వేర్వేరు ఉద్యోగ, వృత్తి వ్యాపకాల్లో స్థిరపడ్డారు. ఏడుగురు మనమలు, ముగ్గురు మనుమరాళ్ళు. ఎవరి అభిరుచులు వారివి. నా కొడుకు సెక్యూరిటీలో ఆఫీసర్. నా కూతురు విజయకుమారి నేను రాసిన 'విశ్వమోహిని' అనే గేయ సంపుటి మీద ఎం.ఫిల్ చేసింది. అల్లుడు జయరావు దళిత సాహిత్యంపై ఎం.ఫిల్ చేశారు. వారందరి ప్రోత్సాహం ఉంది. ప్రస్తుతం నా కుమార్తె నా సినిమా సాహిత్యంపై పి.హెచ్.డి. చేస్తోంది.

సినిమాల్లో మీ గేయ రచనకు పరిచయం ఎలా జరిగింది?

1964 డిసెంబర్ 28న వివాహం అయిన తర్వాత ప్రభుత్వోద్యోగం (డ్రాయింగ్ టీచర్)లోకి వెళ్ళాక అనేక ఆటంకాలు ఏర్పడ్డా తట్టుకుంటూ గ్రంథాలు, నాటికలు, పత్రికల్లో కవితలు రాసినా కొంతమేరే సాహిత్య సేవ చేయగలిగాను. అవి కొందరినే ఆకట్టుకోగలుగుతున్నాయి. అందర్నీ ఆకట్టుకునే పవర్‌ఫుల్ మాస్ మీడియా సినిమా ద్వారా నేను కోరుకున్న అభ్యుదయాన్ని ఎందుకు సాధించకూడదని నా మిత్రులు త్రిపురనేని మధుసూదనరావు, విలియం కేరీ, సత్యమూర్తి తదితరులు ప్రేరేపించి మద్రాసు పంపారు. నా ఆశయానికి వారి ఆశ, సహకారం తోడయింది. తొలిగా 'పల్లెసీమ' చిత్రానికి పి.సి.రెడ్డి అనే మంచి దర్శకుడిచేత పరిచయం చేయబడ్డాను. సంగీత చక్రవర్తి కె.వి.మహదేవన్, గాయని సుశీల నన్ను వరోక్షంగా చిత్రవరిశ్రమకు స్వాగతించారు.

సినీ గేయకవులతో మీకున్న పరిచయం, వారి సహకారం ఎలాంటిది?

అప్పటి సినీ కవులందరూ నన్ను ఎక్కువగా ప్రేమించారు. ఉదాహరణకు మహాకవి శ్రీశ్రీ, 'నా ప్రస్థానం అయిందేమోననుకున్నాను మరో ప్రస్థానానికి మరో మనిషి వచ్చా'రన్నారు. కొసరాజుగారు ఒక సందర్భంలో మాట్లాడుతూ కొసరాజు అభిమానులు వేలాది. కొసరాజుకు అభిమాని జాలాది అన్నారు. ఆధ్యాత్మికాన్ని, సామాజికవాదాన్ని కాగితంమీద రాసి బాగా చెబుతున్నావు అని ఆశీర్వదించిన మొదటి వ్యక్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి. మేం చాలా రాశాము కదయ్యా కొత్త కవి వచ్చాడు ఆయనతో రాయించండి అని నిర్మాతల్ని తనవైపుకి తిప్పింది ఆరుద్ర. ఎక్కడ్నించి ఈ పదాల్ని ఏరుకొచ్చావయ్యా అని ముచ్చటపడే సి.నా.రే., నేను మనసు గురించి చెప్పాను. నీవు ఆత్మగురించి కూడా చెప్తున్నావయ్యా అనే ఆత్రేయ. ఇంతటి, ఇలాంటి మహానుభావులతో కలగలిసి సినీ సంగీత సాహిత్యంలో దూసుకుపోయే అదృష్టం దక్కిందంటే వారి ఆదరాభిమానాలు సహాయ సహకారాలు మాత్రమేనని చెప్పాలి.

మీరు రాసిన నాటకాలు, గేయాలు ఎన్ని? మిమ్మల్ని బాగా స్పందింపచేసినవి ఏమిటి?

ఎక్కువగా స్పందించినది కళావంతుల తెగ (వేశ్యలపై) 'గాజు పలకలు' అనే నాటకం దేవదాసీలుగా, రాజనర్తకిలుగా, ఒకప్పుడు ఎలా రాజపోషణకు గురయ్యారు, రాచరికాల అంతంతో కళలు ప్రోత్సహించేవారు లేక ఎలా వారి జీవితాలు చితికిపోయిందీ ఆ నాటకంలో వివరించాను. తర్వాత 'అమరజీవి' అనే నాటకం సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తి కథ. ఇక 'కారుమేఘాలు' సామాన్యుడు – కవి – హరిజనుడి ఇతివృత్తం. ప్రేమ అనుభవించటానికేనని చెప్పేది. వెయ్యికి పైగా సినిమా పాటలు రాశాను. సామాజిక కోణాన్ని ప్రతిబింబించే 'కాకులమ్మ' గేయసంపుటి త్వరలో అచ్చుకానుంది.

పత్రికలు, ఉద్యమాలతో మీ సంబంధం?

విశాలాంధ్ర, ప్రజాశక్తి యువజన, ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక అన్నింటికీ 'జారా' 'జాసురా', 'మధురాజా' అనే దొంగ పేర్లతో ఆనాటి రాజకీయ, సాంఘిక పరిస్థితులపై వ్యాసాలు, కవితలు రాశాను. నా స్వస్థలం గుడివాడ. తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు. కనుక కాంగ్రెస్‌వాదిగా ముద్రపడింది. సత్యమూర్తి, విలియంకేరి కమ్యూనిస్టులుగా వుండేవారు. ఆ రోజు ఎవరు ఏ పార్టీలో ఉన్నా సిద్ధాంత చర్చ తప్ప ఎన్నికల్లో సైతం వ్యక్తిగత దూషణలు లేవు. కొన్ని పార్టీలు వ్యక్తి పూజకోసం దిగజారాయి. లెనిన్ శతజయంతి సందర్భంగా గుడివాడ కవి రాజకళామందిర్‌లో నాటక పోటీలకు నన్ను జడ్జిగా పిల్చారు. కులవివక్ష, రెండు గ్లాసుల పద్ధతి, సనాతన ఆచారాలపై అప్పట్లో తిరుగుబాటుబావుటా ఎగురవేశాం.

మీ తరం కవుల గురించి, ఈ తరం కవుల గురించి మీ అభిప్రాయం.

సహజ జీవితానికి అలవాటు పడ్డ నేను కవి జీవితానికే అలవాటుపడలేదు. కార్బన్ పేపర్ చేసినంత న్యాయం కవి చేయగలిగితే సమాజం పటిష్టమవుతుంది. చూసింది, చేసింది యదార్థం చెప్పలేని పరిస్థితుల్లో రాజులకాలం నుంచి ఈనాటి పాలకుల వరకు కవి స్వేచ్ఛను కోల్పోతున్నాడు. సమాజానికి కొంత వరకే పనికొస్తున్నాడు. అనుభవం వేరు ఆరాధన వేరు. దేవులపల్లి ప్రకృతి ఆరాధకుడు. ఆత్రేయ ప్రకృతి అనుభవించాలనే తపన గలవాడు. సి.నారాయణరెడ్డి ప్రకృతికి భిన్నంగా ఆకాశంలో కొత్తదనాన్ని ఆశించేవాడు. ఆరుద్ర భాషతో గాక భావాలతో పూలబంతి ఆడుకునేవాడు. శ్రీశ్రీ ఈ తరం కాకుండా తను కోరుకున్న తరం కావాలనుకొనేవాడు. కొసరాజు భాషకు మూలమైనది మాతృక జాను తెలుగు పదాల జానపదం ఆదిగా పల్లెభాష అవపోసనపట్టాడు. సంగీతంగాని సాహిత్యంగాని మనిషి భావోద్వేగాన్ని బట్టి వచ్చేవి. కవికి భావం కలిగిన నాదు దానిని బయటకు చెప్పటానికి భాషను ఆశ్రయిస్తాడు. భాషలేక దేన్నీ ఆశ్రయించటం చేతకాని వాడు వివిధ శబ్దాలతో అనుకరిస్తాడు. ఈ అనుకరణం భాషలేని జానపదాలుగా చెప్పబడ్డాయి.

మీకు లభించిన అవార్డులు, రివార్డులు ఇప్పటి సినీ కవుల్లో మీకు నచ్చిన వారు.

ఇప్పటివరకు 62 సినిమాలకు గేయాలు రాశాను. ఎర్రమందారం, 'అఖండదీపం' ప్రాణం ఖరీదు చిత్రాలకు అవార్డులు వచ్చాయి. 'ప్రాణం ఖరీదు' చిత్రానికి అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతులమీదుగా నంది అవార్డునందుకొన్నాను. 'ఇదా ప్రపంచం' చిత్రంలో 'బండెల్లి పోతుందే చెల్లెలా!' పాటకు కళాసాగర్ అవార్డు దక్కింది. 'ప్రాణం ఖరీదు' చిత్రంలోని 'ఏతమేసి తోడినా ఏరు ఎండదు' అనే పాటకు 1978లో బెస్ట్ లిరిక్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. పెద్దపెద్ద కళాశాలల వారు సిల్వర్, గోల్డెన్ జూబ్లీ ఫంక్షన్లలో సన్మానాలు, జ్ఞాపికలు ఇప్పటి సినీ కవుల్లో ముగ్గురు మాత్రం పాటలు చక్కగా రాస్తున్నారు.

యువతకు, వర్తమాన గేయ రచయితలకు మీరిచ్చే సందేశం?

రామాయణ, మహాభారతాలు మనసొంతమేనని తెలిశాక రాముడి గుణగణాలు తప్పించి రావణుడి గుణగణాలు నేర్చుకోవడం ఎంత వరకు న్యాయం? తల్లిదండ్రులు తమ పిల్లల్ని భారతంలో శకుని, ధృతరాష్ట్రులుగా పెంచటం ఎంతవరకు న్యాయం? సూర్యుడికి పుట్టిన వాడిని శూద్రుడి గావించి నిరాదరించటం ఎంతవరకు న్యాయం? అలాగే సినిమా చూడండి – జీవితానికి కావలసినదే తీసుకోండి. అరటిపండు ఆరోగ్యకరమైందే అయినా తొక్కవలిచి కదా తినాలి. ఇదీ అంతే! వర్తమాన రచయితలు సమాజశ్రేయస్సును, సంస్కృతి, సంఘీభావాల్ని మేళవించే గేయ సాహిత్యం రాయాలని కోరుతున్నాను.

– అల్లూరి శ్రీనివాసరావు

సొమ్ము అభద్రం... బతుకు ఛిద్రం

మొలకలపల్లి కోటేశ్వరరావు

నిరంజనరావుకి చాలా ముందు చూపు వుంది. మంచి క్రమశిక్షణ కలిగిన మనిషి అతను.

డబ్బు దగ్గర ఎంతో జాగ్రత్తగా, పొదుపుగా, బాధ్యతగా, దుబారా లేకుండా వుంటాడు.

“ఏమండీ... రేపు పండక్కి నాకు ఒక చీర కొనిపెట్టండి. కొత్తరకం చీరలు వచ్చాయట మార్కెట్‌లోకి..” అని ఒకవేళ పొరపాటున భార్య భాగ్యలక్ష్మి అడిగితే, నిరంజనరావు చాలా శాంతంగా, సౌమ్యంగా జవాబు చెపుతాడు.

“నూలుగుడ్డ నూరు కాలాల పాటు ఉంటుందా? నీకు ఇప్పుడు ఎన్ని చీరలు లేవూ! పండుగలు వస్తుంటాయ్, పోతుంటాయ్! పండుగలకీ, పబ్బాలకీ, ఫంక్షన్లకీ చీరలు కొనుక్కోవాలంటే మనలాంటి మధ్య తరగతి వారికి సాధ్యమవుతుందా? ఇప్పుడు నీకు పండుగకి ఐదువందలు పెట్టి చీర కొంటాను అనుకో! కొంతకాలానికి అది పాడై, పనికి రాకుండా ఏ స్టీలు సామాను వాడికోపోతుంది! అలాకాకుండా ఆ ఐదు వందలూ నీ పేరుతోనో, మన పాప రాజ్యలక్ష్మి పేరుతోనో బ్యాంక్‌లో వేసుకుంటే... భవిష్యత్‌లో ఏదో ఒక అవసరానికి తప్పకుండా పనికి వస్తాయి. ఈ ఐదు వందలే కొంతకాలానికి వెయ్యి కావచ్చు, రెండు వేలు కావచ్చు, రూపాయి రూపాయీ ఖర్చు పెట్టుకుంటే నూర్రూపాయలు పోతాయ్!” అని ఉపన్యాసం చెప్పి ఆమెని మరో మాట మాట్లాడనివ్వకుండా చేస్తాడు.

అలాగని ఆమెకి బట్టలు తీసుకోడు అని కాదు. ఆమెకీ, తనకీ, పిల్లలకీ అందరికీ బట్టలు ఏడాదికి ఒక్కసారి ఏప్రిల్ మొదట్లోనో, ఉగాది పండుగ సమయంలోనో తీసుకుంటాడు. అతనికి ఇంటి దగ్గర మూడు ఎకరాల పొలం ఉంది. ఆ పొలం మీద వచ్చే కౌలు డబ్బుతోనే బట్టలు తీసుకుంటాడు తప్ప జీతం డబ్బు మాత్రం రూపాయి కదిలించడు.

నిరంజనరావు ఒక ప్రైవేట్ కంపెనీలో ఎకౌంటెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. అకౌంట్లు అంటే అతనికి అమిత ఆసక్తి కూడా.

పొదుపు పథకాలూ, ఎక్కువ వడ్డీ వచ్చే మార్గాలూ, డబ్బు దాచి పెట్టే విషయాలూ బాగా తెలుసుకుంటాడు.

అతను వ్యక్తులు ఎవరికీ రూపాయి అప్పు ఇవ్వడు. తనూ ఎవరి దగ్గిరా ఎప్పుడూ అప్పు తీసుకున్న మనిషి కాదు. అప్పు ఇవ్వడం, తీసుకోవడం అనే మాట నిరంజనరావు నిఘంటువులో లేదు.

“డబ్బు పొదుపు చేయడం గొప్ప కాదు.. ఆ పొదుపు తెలివిగా, సమర్థవంతంగా చేసుకోవాలి. కొన్ని బ్యాంకుల్లో ఒక వెయ్యి డిపాజిట్ చేస్తే ఏడెనిమిదేళ్ళకి కానీ రెట్టింపు కాదు. అదే కొన్ని బ్యాంకుల్లోనూ, పోస్టాఫీసుల్లోని కొన్ని స్కీముల్లో అయితే ఐదేళ్ళకే రెట్టింపు అవుతుంది. అంటే ఒక బ్యాంక్‌లో వెయ్యికి పదిహేనేళ్ళకి రెండు వేలు అయితే, మరో సంస్థలో పదిహేనేళ్ళకి నాలుగు వేలు అవుతుంది. అదే లక్ష తీసుకో... ఒక చోట రెండు లక్షలు అయితే, మరో చోట నాలుగు లక్షలు అన్నమాట! సేమ్ పీరియడ్! చూడు, ఎంత వ్యత్యాసమో!” అని కొలీగ్స్‌కి సందర్భం వచ్చినపుడు చెపుతాడు.

వాళ్ళ ఆఫీసులో ఒకడు ఏదో గొర్రెల ఫాంకి ఏజెంట్‌గా చేరాడు.

“నువ్వు వెయ్యి కట్టు అన్నా! ఇరవై ఏళ్ళకి వెయ్యి ఇరవై వేలు అవుతాయి. పదివేలు కట్టు. ఇరవై ఏళ్ళకి రెండు లక్షలు అవుతాయి. చూడు ఎంత ఆదాయమో! అదే బ్యాంకుల్లో వేసుకుంటే ఏమొస్తుంది? ఇది చాలా నమ్మకమైన సంస్థ! ఈ సంస్థకి డైరెక్టర్ ఆషామాషీ వాళ్ళు కారు! ఫలానా సినిమా ఏక్టరే ఈ సంస్థ డైరెక్టర్!” అని ఆ కొలీగ్ నిరంజన్‌రావు చెవిలో హోరు పెట్టి రెండు వేలు కట్టించాడు.

నిరంజనరావు చాలా సందేహిస్తూ, అనుమానం పెనుభూతంతోనే, మిత్రుడి బలవంతం మీద కొంతా, ఎక్కువ మొత్తం వస్తుందని ఆశపడి కొంతా మొత్తం మీద గొర్రెల ఫాంలో రెండు వేలు కట్టి చేరాడు.

“ఇంక చూడు! నీ పేరు మీద రెండు గొర్రెలు పెంచుతారు! గొర్రే, బర్రే పెంచుకున్న వాడికి గెయినే తప్ప పెయిన్ ఎందుకు ఉండిద్దన్నా! పో... రెండేళ్ళకే ఆ గొర్రె బర్రె మాదిరిగా బలిసి సాలుకి రెండు ఈతల చొప్పున నాలుగు పిల్లలు పెట్టి, ఆ నాలుగు మళ్లీ రెండేళ్ళకే ఎనిమిది పిల్లలు... అబ్బో... చెప్పే ఆదాయం కాదులే! నీకు ఇరవై ఏళ్ళకి వెయ్యికి ఇరవై వేలు ఇవ్వడమే కాకుండా బోనస్సే బోనస్సు!” అని ఆ కొలీగ్ అదిరిపోయేలా చెప్పాడు.

ఇరవై ఏళ్ళకి కాదు, ఇరవై నెలలకే సంస్థ బోర్డ్ తిప్పేసింది. అక్కడ గొర్రే లేదూ, బర్రే లేదూ! సదరు డైరెక్టర్ డబ్బు సూట్‌కేసుల్లో కుక్కుకుని చలో చెన్నై! అడ్రస్ లేదు!

డబ్బు కట్టిన బాధితులంతా వాళ్ళ కష్టార్జితం పరులార్జితం కావడంతో లబోదిబోమని నెత్తీనోరూ బాదుకున్నారు.

సినిమా ఏక్టర్ అయిన మరో డైరెక్టర్ గారి కోసం ఎదురు చూసీ, వడిగావులు వడీ అడిగితే “చూద్దాం, చేద్దాం, నేను అయినా మీ డబ్బు ఇస్తాను!” అని సమాధానం.

కొంతకాలం ఎదురు చూసి, నటుడి మాటలు అన్నీ నటనే అని నిర్ధారించుకుని కొంతమంది పోలీస్ కంప్లెయింట్ ఇచ్చారు. పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేసి మరో నాలుగు రూపాయలు వదిలించుకోవడం ఎందుకులెమ్మని కొంతమంది ఆ ప్రయత్నం కూడా చేయలేదు.

అది మొదలు నిరంజనరావుకి ప్రైవేటు పెట్టుబడి సంస్థలు అంటే చిర్రెత్తు కొస్తుంది.

“మా కంపెనీ చీటీపాటల్లో చేరండి, మా కంపెనీ డిపాజిట్స్ వేయండి, మా ఇన్వెస్ట్‌మెంట్స్‌లో ఇన్వెస్ట్ చేయండి! మీరు కొద్దికాలంలోనే కుబేరులై పోతారు!” అని కొంతమంది ఏజంట్లూ, తెలిసిన వాళ్ళూ అప్పుడప్పుడూ నిరంజనరావుని అడుగుతుంటారు.

అతను అలాంటి ప్రతిపాదనల్ని

...ందర్భంగానే తిరస్కరిస్తాడు. "నా దగ్గర డబ్బు ఎక్కడ ...ఉందండీ! ఈ కరువు కాలంలో కుటుంబ ఖర్చులు పోయి డబ్బు మిగుల్చుకోవడం కూదానా?" అని సున్నితంగానే వాళ్ళకి కాదని చెబుతాడు.

ఆ సంస్థల్లో దాచుకుంటే కుబేరులయ్యే సంగతి తరువాత, కుచేలురు కావడం మాత్రం తథ్యం అనే సంగతి అతనికి బాగా తెలుసు.

ఎనిమిదేళ్ళ క్రితం యుటిఐ వాళ్ళు ఆడపిల్లల బంగారు భవితవ్యం కోసం రాజ్యలక్ష్మి యూనిట్ ప్లాన్ అని ఒక స్కీం ప్రకటించారు.

యుటిఐ ఏజెంట్ నిరంజనరావు దగ్గరకి వచ్చాడు.

"మీ పాప పేరుతో రెండు మూడు వేల యూనిట్లు తీసుకోండి. యుటిఐ అంటే నూరు శాతం ప్రభుత్వ సంస్థ. సభ్యుల క్షేమం, యూనిట్ హోల్డర్ల ఆదాయమే సంస్థ లక్ష్యం!" అని కొన్ని కరపత్రాలూ, బ్రోచర్స్ ఇచ్చి చెప్పాడు.

ఆ కాగితాలు చదివాడు నిరంజనరావు.

యుటిఐ! నూరు శాతం ప్రభుత్వ సంస్థ! ఎలాంటి మోసాలూ, అన్యాయాలూ, అక్రమాలు జరగవు! ప్రభుత్వ సంస్థ కస్టమర్స్‌ని ఎందుకు అన్యాయం చేస్తుంది?

నిరంజనరావు కూతురి పేరు కూడా రాజ్యలక్ష్మే! అప్పటికి పాపకి రెండేళ్ళు.

అదే సమయంలో అంతకు కొద్ది సంవత్సరాల క్రితం బ్యాంకులో వేసుకున్న డబ్బు మొత్తం 40 వేలు ఒకేసారి చేతికి వచ్చాయి.

అన్ని విధాలుగా ఆలోచించాడు నిరంజనరావు.

ఎవరితో అయినా చర్చిద్దామనుకున్నాడు కానీ, డబ్బు విషయం కాబట్టి "ఓరి వీడికి ఇంత డబ్బు వుందా?" అని అసూయ పడతారనే ఉద్దేశంతో ఆ ప్రయత్నం మానుకుని, 40వేలు పెట్టి రాజ్యలక్ష్మి యూనిట్స్ కొన్నాడు.

ప్రభుత్వ సంస్థ కాబట్టి డబ్బుకి గ్యారంటీ ఉంటుందని ధీమాగానే రంగంలోకి దిగాడు.

యూనిట్స్ కొన్న నాలుగు నెలలకి పది రూపాయలు ఉన్న యూనిట్ విలువ ఐదు రూపాయలకి వచ్చింది. యూనిట్స్ విలువ పెరుగుతుందీ, పెరుగుతుందీ అని వేయి కళ్ళతో ఎదురు చూశాడు నిరంజనరావు.

పెరగలేదు సరికదా, పది రూపాయల యూనిట్ ఎప్పుడు చూసినా ఏడెనిమిది రూపాయల మధ్యనే కొట్టుమిట్టాడుతోంది. ఇక లాభం లేదని గత ఏడాది యూనిట్స్ వద్దూ, పాడూ వద్దు అని కంపెనీకి తన దగ్గర వున్న యూనిట్స్ కాగితాలు మొత్తం పంపించాడు.

వాళ్లు 32 వేలకి చెక్ పంపించారు!

ఏడు సంవత్సరాల అనంతరం 40 వేలకి 32 వేలు అంటే, అసల్లో కూడా 8 వేలు మైనస్ చేసి పంపించడంతో సంస్థని కసికసిగా తిట్టుకున్నాడు. చెప్పనలవి కాని బాధని అనుభవించాడు.

యుటిఐ సంస్థ కస్టమర్ల ప్రయోజనాలకే ప్రాముఖ్యం ఇస్తుందని భావించాడు కానీ, ఆ సంస్థ డైరెక్టర్లు సంస్థకి మూలస్తంభాలైన కస్టమర్ల కంటే స్టాక్ బ్రోకర్లూ, పెద్ద పెద్ద పరిశ్రమాధిపతులకే మేలు చేకూరుస్తారనీ, లంచాలకు కక్కుర్తిపడి సంస్థను నిలువునా నడిసంద్రంలో ముంచడానికైనా వెనుకంజవేయరనీ, ప్రభుత్వం కూడా ప్రేక్షక పాత్ర వహించడమో, ఆ అవినీతిపరుల్ని రక్షించడానికి పూనుకోవడమో చేస్తుందని చాలా ఆలస్యంగా, ఏడేళ్ళకి పూర్తిగా తెలుసుకున్నాడు నిరంజనరావు.

"ఏ దిక్కుమాలిన బ్యాంక్‌లో వేసుకున్నా ఏడేళ్ళకి 40 వేలకి 40 వేలు వచ్చేవి కదా! ఇప్పుడు 40+8 వేలు అనవసరంగా చూస్తూ చూస్తూ పోయాయే!" అని లబలబలాడిపోయాడు.

"బ్యాంకులు ఏటికేటికీ వడ్డీలు తగ్గించి వేస్తున్నాయి! ప్రపంచ బ్యాంక్ దగ్గర అడ్డమైన షరతులకీ తలవొగ్గి 12 శాతం, 14 శాతం వడ్డీలకు రుణాలు తెచ్చుకుంటారు. ఆ వడ్డీలకు మన ప్రజల దగ్గర తీసుకోవచ్చు కదా!" అని వాళ్ళ కొలీగ్ అప్పుడప్పుడూ చెప్పే మాటలు నిజమే అనిపించింది నిరంజనరావుకి.

"ఉన్న బ్యాంకుల్లో ఎక్కువ వడ్డీ ఇచ్చే బ్యాంకుల్ని చూసి డబ్బు దాచుకోవడం మంచిది!" అని నిర్ణయించుకున్నాడు నిరంజనరావు చివరికి.

అలా అన్వేషిస్తే ఋషి బ్యాంక్, కావ్య బ్యాంక్ రెండూ కొద్దిగా ఎక్కువ వడ్డీని ఖాతాదారులకు ఇస్తున్నాయి. రెండు బ్యాంకులు కూడా రిజర్వ్‌బ్యాంక్ అనుమతి పొంది నడుస్తున్న బ్యాంకులే.

పెద్ద పెద్ద బ్యాంకుల కంటే ఈ చిన్న బ్యాంకులు చాలా నయం! వడ్డీ ఎక్కువ! రద్దీ తక్కువ! ఖాతాదారుల్ని గౌరవిస్తారు! అవసరమైన విషయాలు వెంటనే చెబుతారు! పైగా మనల్ని పట్టించుకుని మనకి కావల్సిన పని వెంటనే చేసి పెడతారు! అన్నిటి కంటే ముఖ్యం రిజర్వ్ బ్యాంక్ అనుమతి ఉంది!

నిరంజనరావు ఇక మరో ఆలోచన లేకుండా తన సొమ్ము మొత్తం రెండు బ్యాంకుల్లో డిపాజిట్ చేశాడు.

తరువాత కొద్ది నెలలకు రెండు బ్యాంకుల డైరెక్టర్లు డబ్బు అంతా మూటలు కట్టుకుని ప్రభుత్వాధికారుల అండదండలతో చక్కగా విదేశాలకి చెక్కేశారు.

సరిగా తినీ తినకా, ఎన్నో ఇబ్బందులు పడుతూ, కొన్ని కనీసావసరాల్ని కూడా తీర్చుకోక అవస్థలు పడుతూ జాగ్రత్తగా రూపాయి రూపాయి కూడబెట్టుకున్న నిరంజనరావూ అలాంటి ఇతర మదుపుదారుల సొమ్మును ఘరానా మనుషులు ఘరానా పద్ధతుల్లో దోపిడీ చేసి తీసుకుపోయారు.

చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ సంస్థలు, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు, చివరికి బ్యాంకులు కూడా నిలువునా మోసం చేస్తుండటంతో నిరంజనరావులాంటి బడుగు జీవులు తమ సొమ్ముకి రక్షణ లేక విలవిలలాడిపోతున్నారు. ★

ప్రేమగీతం

(19వ పేజీ తరువాయి)

సర్వకాలాలకు, సర్వప్రేమికులకు వర్తించేలా వున్నాయి. ఇవి చదివిన ఎవరైనా ప్రగాఢ అనుభూతికి లోనుకాక తప్పదు" అని చెప్పి ఆమెను ఒప్పించాడు. ఆ ప్రకారమే 'పోర్చుగీస్ ప్రేమగీతాలు' అనే పేర వాటిని ప్రచురించాడు. (ఎందుకంటే గతంలో ఒకసారి ఎలిజబెత్ ఒక పోర్చుగీస్ యువతి ప్రణయాన్ని గురించి ఒక గేయం రాసింది. 'ఆ యువతి ఎలిజబెతే' అని బ్రౌనింగ్ గ్రహించి ఆమెను 'నా పోర్చుగీస్ చిన్నారీ' అని పిలిచేవాడు). ఆ పేరు ఎలిజబెత్‌కు కూడా నచ్చింది.

ఎలిజబెత్ – బ్రౌనింగ్ ఎప్పుడూ ఏదో ఒక చోటికి, ముఖ్యంగా ఎలిజబెత్ ఆరోగ్యానికి సరిపడే ప్రదేశానికి ప్రయాణం చేస్తూ వుండే వాళ్ళు. అలా, అలా ఇంగ్లాండ్‌కు తిరిగి వచ్చారు. అప్పుడు ఆమెకు మళ్ళీ దగ్గు ప్రారంభమయింది. ఎలిజబెత్ తనను క్షమించమని తండ్రిని ఎన్నో విధాల ప్రాధేయపడింది. అయినా వృథా ప్రయాస కావటంతో తిరిగి ఇటలీకి వెళ్ళిపోయారు.

1856లో ఎలిజబెత్ మళ్ళీ ఒకసారి ఇంగ్లాండ్‌కు తిరిగి వచ్చింది. ఆమె ప్రతిరోజూ 'వింపోల్ స్ట్రీట్'కు వెళ్ళేది. కానీ ఒక్కసారి కూడా తండ్రిని కలవలేదు. ఈసరికి బ్రౌనింగ్ – ఎలిజబెత్ ఇద్దరు కూడా చాలా పేరు ప్రఖ్యాతులార్జించారు. ఒకప్పుడు 'అగమ్యగోచరం' అని అతని కవిత్వాన్ని తిరస్కరించిన వారే ఇప్పుడు బ్రహ్మరథం పట్టారు. లండన్ నగర వాసులంతా వాళ్ళిద్దరినీ చూడవచ్చేవారు.

☆ ☆ ☆

కవిత్వం రాయటంలోనూ, భర్తకు లభిస్తున్న పేరు ప్రఖ్యాతులలోనూ కొడుకు 'పెన్' ఆటపాటలలోనూ సంతోషాన్ని వెతుక్కోసాగింది ఎలిజబెత్.

1859 కల్లా ఆమె ఆరోగ్యం క్షీణించటం మొదలెట్టింది. ఒకప్పటి ఊపిరితిత్తుల జబ్బు మళ్ళీ తిరగబెట్టింది. ఆ సమయంలోనే ఆమె ప్రియసోదరి హెన్‌రీటా మరణించటం ఆమెను మరీ కృంగదీసింది. క్రమక్రమంగా ఆరోగ్యం పూర్తిగా క్షీణించి 29.06.1861 రాత్రి ఆమె తనువు చాలించింది.

ఆ సమయంలో బ్రౌనింగ్ ఆమె చెంతనే వున్నాడు. ఆ రోజు ఆమె నిద్రపోలేక చాలా అవస్థ పడింది. కొద్దిసేపు కళ్ళుమూతలు పడేవి. అంతలోనే ఉలిక్కిపడి, కళ్ళు తెరిచి, భర్తను చూసి చిరునవ్వు నవ్వేది.

"నేను ఎవరిని?" అడిగాడు రాబర్ట్ బ్రౌనింగ్.

"నా రాబర్టవు, నా స్వర్గానివి, నా ప్రియతమునివి" అని పలికింది ఆమె మెల్లగా, సన్నని స్వరంతో.

చాలా ప్రశాంతంగా కన్నుమూసింది ఆమె. 01.07.1861న 'ఇంగ్లీష్ సిమెటరీ ఫ్లారెన్స్'లో సైప్రస్ చెట్ల కింద ఆమెను సమాధి చేశారు.

ఆ తర్వాత 28 సంవత్సరాలు జీవించాడు బ్రౌనింగ్. పునర్వివాహం గురించి ఆయన ఎన్నడూ తలపెట్టలేదు. ఆయనను ఎంతో ఇష్టపడి, రెండవ భార్య కావటానికి సిద్ధపడిన ఒక యువతితో, ఆయన 'నా మనసు, హృదయం ఫ్లారెన్స్‌లో సమాధి చేయబడ్డాయి" అని చెప్పి, మృదువుగా తిరస్కరించాడు.

12.12.1889న రాబర్ట్ బ్రౌనింగ్ మరణించాడు. ఇంగ్లాండ్, తన ప్రియపుత్రుణ్ణి ఫ్లారెన్స్‌లో సమాధి చేయడానికి ఒప్పుకోనందున, 'వెస్ట్ మినిస్టర్ అబీ'లో ఆయనను సమాధి చేశారు.

(తెలుగు సేత : ఎం. మదనమోహనరావు)

కొండబాబు

"చూడు ఓబులూ... ఆడదే గదాని ఏ మాట బడితే ఆ మాట అన్నా, ఏం చేయలేదు గదా అని చుట్టూచూడకుండా చేయి పట్టుకున్నా ఒక్కోసారి ఊరుకోదు... ఇష్టం లేకపోతే... లైంగిక వేధింపులంటూ కేసెడుతుంది. ఆడదానికి చట్టం అండ ఉంది.." అన్నాడు దామోదరం.

"అంతేనంటావా... అయితే అదిగానీ అలాంటి కేసెడుతుందేమో!"

"నువ్వేం భయపడమాక... దానికి చట్టం అండ ఉందన్నాను గానీ... పోలీసులండ ఉందన్నానా! లేదే!" నవ్వాడు దామోదం

☆ ☆ ☆

"ఒరేయ్ తలుపులు మూసి కొడితే పిల్లయినా తిరగబడుతుంది. కళాసీ పన్నోడే గదాని కారుకూతలు కూస్తే అన్నిసార్లు వాడూరుకోడు... డబ్బులేకపోవచ్చు గానీ, వాడు రిజర్వేషన్ కేటగిరీవోడు.. కకులం పేరుతో తిట్టావని కేసెట్టేయగలడు.."

మిస్టర్ దామోదరం అన్నాడు.

"అయితే ప్రమాదమంటారా?"

"ఆ విషయం వాడికి తెలిస్తే గదా! తెలిసినోడు తిట్టకపోయినా అట్లాంటి కేసెడతాడు. తెలీనోడు తిట్టినా కెసెట్టడు" ఉపదేశించాడతగాడు..

☆ ☆ ☆

ఈ రెండూ సినిమా, టీవీ సీరియల్‌లోని సన్నివేశాలు. ఇంతే కాకపోయినా, కాస్త అటూఇటూగా ఇవే సంభాషణలు అనేక సినిమాల్లో, కొన్ని సీరియల్స్‌లో, అనేక రచనల్లో మనం కనవచ్చు. వినవచ్చు. చదవొచ్చు.



పీడితులపై కొత్తగా...

గతంలోనే చెప్పుకున్నట్లు పీడిత వర్గ ప్రజలపై ఆధిపత్య వర్గాలు మనసావాచా కర్మణా పీడన స్వభావాన్నే కలిగుంటాయి. ప్రతి వర్గ సమాజంలోనూ ఈ పరిస్థితి ఉంటుంది. అయితే ఆయా సమాజాలను బట్టి పీడితులు, పీడకుల విభజన ఉంటుంది. భూస్వామ్య, పితృస్వామిక భావజాలం ఇంకా కొనసాగుతున్న ప్రస్తుత సమాజంలో పీడితులు శ్రామిక, దళిత వర్గ ప్రజలు, మహిళలే. కాబట్టే వారికి సంబంధించి నానుడులు, సామెతల వంటి పలుకుబడులు ఏర్పడి ఉన్నాయి. పిలుపులూ సరేసరి. ఇవి చాలవన్నట్లు ఆధునిక సమాజం కూడా ఇంకా ఆ అస్పృశ్యతను ఆచరణలోనే కాక పలుకుబడులనూ రూపొందించి భావజాలంగా కొనసాగిస్తున్నది. ప్రజాస్వామిక చట్టంలో ఏర్పడిన కొన్ని చట్టపరమైన రక్షణ, హక్కులు, ఏర్పాట్లను సైతం కొత్త 'పలుకుబడులు' సృష్టించి తూలనాడటం జరుగుతోంది. అందుకు తార్కాణంగా నిలిచేవే ఉపోద్ఘాతంలో పేర్కొన్న రెండు సన్నివేశాలూనూ.

వీటిలో వర్ణపరంగా, లింగపరంగా వారు చేసే శ్రమపరంగా వారికి ఏర్పడిన చట్టబద్ధ రక్షణ పరంగా హేళన చేయడం ఆ పలుకుబడుల లక్షణం. తద్వారా వారి మనోభావాలనూ, ఆత్మాభిమానాన్ని దెబ్బతీసి వారిని కుంచించుకుపోయేట్లు చేయడం చట్టపరంగా లభించిన రక్షణను సైతం పొందకుండా చేయడం. ఆ విధంగా వారు ముందుకు రాకుండా అడ్డుపడటం ఈ పలుకుబడుల ముఖ్యోద్దేశం. లేబరోళ్ళు... లేబర్ లక్షణాలు.., పెద్దింటోళ్లు.., రిజర్వేషన్ కేటగిరి లాంటివి... ఇలాంటి పిలుపులు, పలుకుబడుల్లో కొన్ని. ఈ పలుకుబడుల అసలు అర్థం ఏమిటి? ఏ అర్థంలో ఇవి వాడబడుతున్నాయి?, దానివల్ల లాభనష్టాలేమిటి? అనే వాస్తవాలను తెలుసుకోవలసిన అవసరముంది.

ఇకపై కొన్ని వారాల పాటు ఇలాంటి పదాల గురించి వరుసగా చర్చించుకుందాం. అప్పుడే భాషాభావజాలానికి సంబంధించి మనం కనీసం నిర్వహించాల్సిన కర్తవ్యం కొంతవరకు అవగాహన కాగలదు. ★

పాఠక స్పందన

ఆసక్తిదాయకం కవర్ స్టోరీ

నవంబర్ 17 ఆదివారం ప్రజాశక్తిలోప్రచురించిన 'అభివృద్ధి పథంలో చైనా లాంగ్‌మార్చ్' కవర్ స్టోరీ ఆద్యంతం ఆసక్తి దాయకంగా సాగింది. చైనాలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి గురించి చాలా వివరంగా ఇచ్చారు. అలాగే మనలో మాట కూడా చాలా బాగుంది.

- ఉమమహేష్, రామ్‌నగర్, హైదరాబాద్

జీవనశైలి బాగుంది

నవంబర్ 17వ తేదీ సంచికలో జీవనశైలి శీర్షికన ప్రచురించిన 'చీకటి బతుకులు' పేదల జీవన పరిస్థితికి అద్దం పట్టే విధంగా ఉంది. బాల కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన అనేక పథకాలు నిష్ప్రయోజనంగా మిగిలిపోవడం శోచనీయం.

- మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

మనసును కలచివేసిన రియల్‌స్టోరీ

నవంబర్ 10వ తేదీ ఆదివారం సంచికలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన '22 ఏళ్ళ తర్వాత' మనసును కలచివేసింది. దండన మార్గం కాదు వ్యాసంలో పిల్లలను దండించకుండా స్లైన మార్గంలో పెట్టే పద్ధతులను చక్కగా వివరించారు. బాలనేస్తాలు, పోస్టుచేయని ఉత్తరం బాలల కథ బాగున్నాయి.

- పళ్ళెం కవిత, శృంగవృక్షం, ప.గో.జిల్లా

ఆకట్టుకున్న మనలోమాట

నవంబర్ 3వ తేదీ సంచికలో ప్రచురించిన మనలోమాట 'సింగినాదం-జీలకర్ర' మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. మిగతా శీర్షికలు కూడా బాగున్నాయి.

- బలుసా లక్ష్మయ్య, గిద్దలూరు, ప్రకాశం జిల్లా